# ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన ఎమ్మెల్యే రాచమల్లు

**-టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ రెడ్డి**



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మునిసిపాలిటీ 31 వార్డ్ నేతాజీనగర్ లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు రెండు సెంట్లు నివాసిత స్థలం ఇప్పించి, గృహాలు నిర్మించి వారికి ఉచితంగా అందచేస్తాము అన్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాటను తుంగలో తొక్కి, నేడు 2024 ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాడనీ, అలాగే ఈనెల ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడం, ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రజల ముందుకు ఏ విధంగా వస్తారు అని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్

మిగతా 2లో

నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 14 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

-రాయచోటిలో మైనారిటీ ఎమ్మెల్యే కల కలేనా!

-50 శాతం ఓట్లు ఉన్న వెనుకడుగు ఎందుకు?

-ఐకమత్యంగా అడుగులు వేయకపోతే భవిష్యత్తులోనూ కలే...

-2019 లో మైనార్టీ అభ్యర్థులు డిపాజిట్ ఎందుకు కోల్పోయారు

-స్వయంకృపారాదమా అలసత్వమా..

-ఇప్పటికైనా మేలుకొంటారా...

# తప్పు ఎవరిది?




**మనం ఎక్కడైనా ముస్లిం సోదరులు కనిపిస్తే చేయి అందించి కౌగిలించుకొని సలాం బాయ్ అని చెప్తాం. కానీ రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ముస్లిం సోదరుడు కనబడితే ఎమ్మెల్యే టికెట్ మాత్రం అడగొద్దు బాయ్ అంటూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటూ ద్వితీయ శ్రేణి పదవులు కట్టబెడుతూ ప్రధాన పార్టీలన్నీ పబ్బం గడుపుకుంటున్నాయి. మరి దాదాపు 40 నుండి 50 శాతం మధ్యలో ఓటు బ్యాంకు ఉన్న రాయచోటిలో మైనార్టీ వ్యక్తికి ఎందుకు ఎమ్మెల్యే టికెట్ దక్కడం లేదు మిలియన్ డాలర్ ప్రశ్నగా నిలిచిపోయింది. పోనీ ఎవరైనా ధైర్యం చేసి ప్రధాన పార్టీలు కాకుండా ఇతర పార్టీల ద్వారా పోటీ చేస్తే వారికి కనీస మద్దతు లేకుండా డిపాజిట్లు కోల్పోతున్న వైనం చూస్తుంటే తప్పు ఎవరిదో ఇట్టే అర్థమవుతుంది,**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాయచోటి ఈ పేరు వింటేనే ప్రస్తుతం అందరూ టక్కున గుర్తుపడతారు. ఇటీవల జిల్లా విభజన లో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి దశ తిరిగింది. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతోపాటు, రియల్ ఎస్టేట్ తో పాటు,ఇతర వ్యాపారాలు కూడా జోరు అందుకున్నాయి. ప్రస్తుతం రాయచోటి పరిస్థితి ఇలా ఉంటే రాయచోటి రాజకీయాలలో కింగ్ మేకర్లుగా ఉండే ముస్లిం మైనార్టీల పరిస్థితి మాత్రం మరోలా ఉంది. అన్ని పార్టీలకు ముస్లిం ఓట్లు కీలకమే అయినా వాళ్ళని ఓటు బ్యాంకు గాని చూస్తూ, ద్వితీయశ్రేణి పదవులు వాళ్ళకి కట్టబెడుతూ అసెంబ్లీ స్థానానికి వారు పోటీ పడకుండా అన్ని పార్టీలు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాయి. రాయచోటి నియోజకవర్గం లో ఆరు మండలాలలోనూ గణనీయంగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. దాదాపు రెండు లక్షల 30 నుండి 50 వేల వరకు మొత్తం ఓట్లు ఉంటే దాదాపు లక్ష వరకు ముస్లిం ఓటర్లే ఉన్న రాయచోటి నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించేందుకు బలమైన ముస్లిం నాయకుడు ముందుకు రావడం లేదంటే పార్టీలు ఏ విధంగా కల్లబొల్లి మాటలతో, హామీలతో ఏమరపాటు గురిచేస్తున్నాయో చెప్తే అర్థం చేసుకోవచ్చు. ప్రతి ఎన్నికల్లోను దాదాపు 75 శాతం ఓట్లు రాయచోటి నియోజకవర్గంలో పోలవుతాయి. అందులో ముస్లింలు కూడా అదే శాతం ఉంది ఓటు నమోదు చేసుకొని ప్రధాన పార్టీలలో నచ్చిన వారికి ఓటేస్తారు తప్ప, తమ మైనార్టీ వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగాను, చిన్న పార్టీ తరపున పోటీ చేస్తే కనీసం డిపాజిట్లు కూడా ఇచ్చేందుకు ఇష్టపడరు. ఇందుకు ప్రధాన సాక్ష్యం 2019 ఎన్నికలు. అసెంబ్లీకి పోటీ చేసిన కాంగ్రెస్ మైనార్టీ అభ్యర్థికి 2,600 ఓట్లు, జనసేన తరపున పోటీచేసిన అభ్యర్థికి 1600 ఓట్లు పోలయ్యాయి అంటే మరి మైనార్టీలు రాయచోటిలో ప్రాతినిధ్యం వహించాలంటే ఎలా సాధ్యమో వారే ఆలోచించుకోవాలి. రాజకీయంగా పార్టీలకు ముస్లింలు అందదండలు బాగానే అందిస్తున్న వారి ఓట్లను సొమ్ము చేసుకుంటూ వారికి తాళాలు ఇస్తున్నారు కానీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం మాత్రం ఇచ్చేందుకు ప్రధాన పార్టీలు సుముఖత చూపడం లేదంటే మరి తప్పు ఎవరిదో, ఎక్కడ తప్పటడుగు వేస్తున్నామో, తమలో ఐకమత్యం ఉందా లేదా, గెలుపోటములను డిసైడ్ చేసే సత్తా ఉన్నా కూడా ఎందుకు తమకు ప్రాతినిధ్యం కల్పించడం లేదో ఇప్పటికైనా మైనార్టీలు ఆలోచన చేసి ఐకమత్యంగా పార్టీలకతీతంగా ముందడుగు వేస్తే తప్పనిసరిగా రాయచోటిలో ముస్లిం అభ్యర్థులకు ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వం దక్కుతుంది.

***ప్రశ్నించే వారే కరువయ్యారా?***

గెలుపోటలను ప్రభావితం చేసే మైనార్టీలకు ఎందుకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదని ప్రధాన పార్టీలను ప్రశ్నించే వారే రాయచోటిలో

మిగతా 2లో

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**- ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ**

**- ఎస్పీ బి.కృష్ణారావు**

**అన్నమయ్య, మేజర్ న్యూస్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, డిఆర్ఓ సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం

మిగతా 2లో



# ఒకపక్క నీటి వృధా.. మరోపక్క క'న్నీటి' వ్యధ..

**వల్లూరు మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి నీరు అందాలి అని ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుంటే వల్లూరు మండలంలోని ఏ ఒబాయపల్లి అంగన్వాడి కేంద్రంలో నీరు దొరకని పరిస్థితి, మరోపక్క నీరు వృధా అయ్యే పరిస్థితి ఇది ఎవరి నిర్లక్ష్యం అని అర్థం కాని పరిస్థితుల్లో ప్రజల ఆవేదన, మండల కేంద్రమైన వల్లూరులో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ప్రారంభం కాకమునుపే పలు చోట్ల దాహపు కేకలు వినిపిస్తున్నాయి. సంబంధిత గ్రామీణ నీటి సరఫరాశాఖ తమ కష్టాలు పట్టించుకోలేదని గ్రామప్రజలు తమగోడును వెళ్ళబోసుకుంటున్నారు. సాధారణంగా వేసవికాలం ప్రారంభమైందంటే దాదాపు నెలరోజులు ముందుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుంది. ఎక్కడ కూడా నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో భాగంగా ప్రణాళికలు రూపొందిస్తారు. చలికాలం ముగియ మునుపే నీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏఓబాయపల్లి గ్రామంలో కనిపిస్తుంది. ఈ గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి పక్కనే గతంలో చేతిపంపు వేశారు. కొద్దికాలం పనిచేసిన తర్వాత చేతి పంపు చెడిపోయింది. అప్పటినుంచి చిన్నారులు తాగు నీటి కోసం పడుతున్న ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. దాహంవేస్తే నీటికోసం పక్క ఇళ్ల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఈ విషయం సంబంధిత అధికారులకు



వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.. నీరు వృధా

మిగతా 2లో

## అప్పులు ఫుల్ - అభివృద్ధి నిల్

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** జగన్ పాలనలో అప్పులు ఫుల్ – అభివృద్ధి నిల్ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రామాయణాన్ని కట్టె, కొట్టె, తెచ్చె అని మూడు ముక్కల్లో చెప్పినట్లు అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం మూడు మాటల్లో జగన్ పాలనను చెప్పవచ్చన్నారు. ఇచ్చేది గోరంతతే లాక్కున్నది కొండంత అన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా తదితర పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సొమ్మును నాన్న బుడ్డి ద్వారా లాక్కుంటుదన్నారు. పెట్రోల్, డీజల్, నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ బస్సు ఛార్జీలు విపరీతంగా పెంచినట్లు వైకాపా ప్రభుత్వంపై తులసిరెడ్డి మండిపడ్డారు. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లుందని ఎద్దేవా చేశారు. మైనార్టీల్లో, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల సానుకూలత వచ్చేలా విస్తృత ప్రచారం చేయాలని తులసిరెడ్డి సూచించారు. మంగళవారం వేంపల్లెలో పోరుమావిళ్లకు చెందిన డాక్టర్ అన్వర్ ను జిల్లా మ్యెనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియామకమైన పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రతి మండలానికి మైనార్టీ సెల్ అధ్యక్షులను నియమించాలని తులసిరెడ్డి అన్వర్ ను సూచించారు.

## యాత్ర -2 దర్శకుడికి హార్శిలీహిల్స్‌లో భూకేటాయింపులు వద్దు

### - జిల్లా జాయింట్ కలెక్టరుకు టీడీపీ నేత పి.సురేంద్ర యాదవ్ వినతి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్శిలీహిల్స్ నందు యాత్ర – 2 దర్శకుడికి సినీ స్టూడియో ఏర్పాటు నిమిత్తం రెండు ఎకరాల భూమిని కేటాయించే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం జై భీమ్ భారత్ పార్టీ మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ కోన భాస్కర్,సిపిఐ మదనపల్లె నియోజకవర్గం కార్యదర్శి కె.మురళి,బీసీ అధికార ప్రతినిధి మెజారి సదా శివ, కంటే వారిపల్లి శివ,తుమ్మగింజల వెంకటేష్,రాజా రెడ్డి,శంకర్ రెడ్డి,ఆలం వలి తదితరులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఒకవేళ నిజంగా రాయలసీమలో సినిమా షూటింగులు చేయాలను కుంటే అనేక అనువైన ప్రాంతాలు ఉన్నాయని సూచించారు.కేవలం రాజకీయ స్వప్రయోజనాల కోసమే వైకాపా ప్రభుత్వం ఈ చర్యకు పూనుకుందన్నారు.ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని,లేని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## అనారోగ్యబాధిత కుటుంబానికి పులివెందుల ఎస్ఐ ఆర్థిక సాయం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణం నగరిగుట్టలో నివసిస్తున్న నంద్యాల నారాయణరెడ్డి అనే వ్యక్తి గత కొన్నిరోజులుగా రెండు కిడ్నీలు దెబ్బతిని చావుబ్రతుకులమధ్య ఉన్నారు. ఆ వ్యక్తి వైద్యఖర్చులకై పులివెందుల రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు ఇటీవల కొంత ఆర్థికసహాయాన్ని ఆకుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారి దయనీయమైన స్థితికి చలించిపోయిన పులివెందుల ఎస్సై అరుణ్ రెడ్డి తన వంతు ఆర్థిక సహాయంగా ఐదువేలరూపాయలు నారాయణరెడ్డి సతీమణి పద్మావతికి వితరణగా అందించడం జరిగింది. పులివెందుల వైఎస్ఆర్సిపి నాయకులు ఎర్రిపల్లె సర్వోత్తమ్ రెడ్డి ద్వారా పంపిన ఆర్థిక సహాయాన్ని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్ లోని వికలాంగుల కార్యాలయంలో ఆర్ సి డి ఎస్ నాయకులు ఆ మొత్తాన్ని బాధితకుటుంబీకులకు అందించడం జరిగిందిలి. ఈసందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, రెడ్డికమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పిలుపుమేరకు తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డిసోదరునికి ఆర్థిక సహాయం అందించి, చేయూతనిచ్చిన ప్రతి రెడ్డిబిడ్డకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు, ఈసందర్భంగా పులివెందుల ఎస్ఐ అరుణ్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి, ఆర్థిక సాయం అందించినందుకు ఆర్ సి డి ఎస్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు మరియు ఉన్నతవిద్యకై



ఆర్థికఇబ్బందుల్లో ఉన్న మెరిట్ విద్యార్థులకు చేయూతనందించడంలో ఆర్సిడిఎస్ ఎప్పుడూ ముందుంటుందని , నిరుపేదలైన ఇతర కమ్యూనిటీలకు కూడా సాయచేసేందుకు రెడ్డిసోదరులు సదాసిద్ధంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి


**(మొదటి పేజీ తరువాయి)** అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా. సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు విశ్వక్షబంధంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. 2023 నవంబరు 1 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలో మొత్తంగా 15 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అయి విచారణ దశలో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కేసులలో ఎప్పటి కప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలని అన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను సంబంధిత తాసిల్దారులు వెంటనే జారీ చేయాలని, దీనిని తగిన పర్యవేక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. స్పీడ్ కేసులలో త్వరితగతిన జడ్జిమెంట్ వచ్చేలా పోలీస్, న్యాయశాఖ పిపీలు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల ప్రగతి, ఆయా అంశాలలో తీసుకున్న చర్యలపై డివిఎంసి సభ్యులు అడిగిన సందేహాలకు కలెక్టర్ మరియు ఎస్పి సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రాయచోటిలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాలో అన్ని మండలాలలో ఎస్సీ, ఎస్టీల స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమిటీ సభ్యులు కలెక్టర్కు విన్నవించారు. ఈ అంశాలను ప్రత్యేక దృష్టితో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో రాజంపేట ఆర్డీఓ మోహన్ రావు, డిఎస్పీలు మహబూబ్ బాషా, కేశప్ప, వివన్ కే చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జాకీర్ హుస్సన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, న్యాయశాఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జిల్లా నిఘా పర్యవేక్షక కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ఒకపక్క నీటి వృధా.. మరోపక్క క'న్నీటి' వృధ..

**(మొదటి పేజీ తరువాయి)** ఎన్నోసార్లు తెలియజేసినప్పటికీ చేతి పంపు మరమత్తు చేయడం కానీ, కుళాయి వేయడం కానీ చేయడం లేదని స్థానిక అంగన్వాడి కార్యకర్త పేర్కొన్నారు.

**మరోపక్క నీటి వృధా...**

ప్రభుత్వం ప్రజలకు సురక్షిత తాగు నీటిని అందించేందుకు లక్షల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపరితల జలాశయాన్ని నిర్మించారు. సుమారు గా ఐదున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న పెన్నా నుంచి పైప్ లైన్ వేసి మోటార్ల ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నారు. ఉపరితల జలాశయం వద్ద వృధాగా నిరు బయట పడిపోతున్న పట్టించుకునేవరూలేక నిరు వేస్ట్ కావడం జరుగుతుంది, ఒకపక్క నీళ్లు దొరక్క విరవిలాడుతుంటే, ఒకపక్క వృధా కావడం చూసి ఇది ఎవరి నిర్లక్ష్యము అని అర్థం కాని పరిస్థితిల్లో ప్రజలు, ఉపరితలం పాఠశాలలో ఉండే దాని వలన అక్కడ నీరు నిలవడంతో దోమలు ఏర్పాటు కావడం జరుగుతుంది, విద్యార్థిని విద్యార్థులు కు మధ్యాహ్నం వంట చేయడం అక్కడే అయినందువలన ఏమైనా రోగాలు వస్తే పరిస్థితి ఏంటి తల్లిదండ్రుల ఆవేదన, నీరు లేని



చోటకు నీరు తెప్పించడం, నీరు వేస్ట్ అయ్యే కాడ నిల్వ చేయడం చేస్తే వచ్చే వేసవికాలంలో అందరికీ నీరు అందేలా చూడొచ్చని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు, అయితే సక్రమమైన నిర్వహణ లేకపోవడంతో కిలోమీటర్ల దూరంనుంచి తీసుకు వచ్చిన నీటిని కాలువల ద్వారాబయటకు వదిలేస్తున్నారా. దీంతో కొన్ని సందర్భాలలో త్రాగునీరు కూడా కలుషితం అయ్యే పరిస్థితులు లేకపోలేదు. ఈ విధంగా వల్లూరు పంచాయతీలో నీటి కోసం భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నీటి నిర్వహణపై సంబంధిత అధికారులు సిబ్బంది పర్యవేక్షణ లోపమేనని ప్రధాన కారణం అనేది స్పష్టం అవుతుందని ప్రజల ఆవేదన, దీనిపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈని చరవాణి ద్వారా వివరణ అడగగా ఏ ఒబయపల్లిలో చేతి పంపు ప్రాబ్లమ్ ఉండేది మాకు తెలియదు, రెండు నుంచి మూడు రోజుల్లో పరిశీలించి చేపిస్తామని తెలిపారు, వల్లూరు జిల్లా పరిషత్ లోను ఉపరితల జలాశయ నీరు లీకేజీ కాకుండా చూస్తామని తెలిపారు..

## ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన ఎమ్మెల్యే రాచమల్లు

**(మొదటి పేజీ తరువాయి)** కుమార్ రెడ్డి ప్రశ్నించారు? తాను ఇచ్చిన వాగ్దానం నెరవేర్చలేని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 2024 ఎన్నికలలో రాజకీయాలకు స్వస్తి పలుకుతానని, రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానని నాడు ప్రకటన చేసి, ప్రజాక్షేత్రంలో ఇచ్చిన హామీలు ఒకటైన నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు? ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 31వ వార్డు ఇంచార్జ్ మెరువా మూర్తి,నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈనెల 15వ తారీఖున ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టనున్న నేపథ్యంలో, ప్రచారాన్ని ముందుగా జగనన్న కాలనీల నుండి మొదలు పెట్టాలని, అలా మొదలుపెట్టిన యెడల తాను కూడా అక్కడికి చేరుకొని ప్రచారం మొదలు పెడతానంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మేరువా నీలిమ, మేరువా కుమార్ , మెరువా నరసింహ, మురళి, పట్టణ అధ్యక్షుడు జేబీవుల్లా మాజీ కౌన్సిలర్ సీతారాంరెడ్డి, భరత్ రెడ్డి,ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ,28 వార్డ్ లక్ష్మీదేవి,36 వార్డ్ కృష్ణవేణి, పర్లపాడు సౌరెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్ , రాజుపాలెం మండలం కన్వీనర్ నుండి విశ్వనాథరెడ్డి , కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, బండారు గురప్ప,37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్,8 వార్డ్ మధు, పెన్నా నగర్ మజీద్,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తప్పు ఎవరిది?

**(మొదటి పేజీ తరువాయి)** కరువయ్యారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాయచోటికి ఇటు అటుగా ఉన్న కడప, మదనపల్లిలో మైనార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుంటే మరి రాయచోటిలో మాత్రం ఎందుకు మైనార్టీ వ్యక్తికి ఎమ్మెల్యే అవకాశం ఇవ్వారని గట్టిగా పోరాడే నాయకులు కరువయ్యారా అని అనుమానాలు కలుగుతున్నాయి. పోనీ ఎవరైనా పోటీ చేసిన వారికి కనీసం గౌరవప్రదమైన మద్దతు కూడా మైనార్టీలు అందించడం లేదంటే దీని వెనక ఏం జరుగుతుందో అర్థం కాని విషయం గా తయారయింది. ప్రస్తుతం ముస్లిం లో ఐక్యత తీసుకువచ్చేందుకు అనేక సభలు సమావేశాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈసారైనా రాయిచోటిలో మైనార్టీలు ప్రధాన పార్టీల తరపున ఎమ్మెల్యే అభ్యర్థత్వం సాధిస్తారా అనేది ప్రశ్నార్థకమే. మరి ఇప్పటికైనా కలసికట్టుగా ముందుకు వెళ్లి విజయం సాధిస్తారో లేక ద్వితీయ శ్రేణి నాయకులు గానీ ఎంతో కొంత ఆనందం పొందుతూ ఇలాగే రాయచోటిలో మైనార్టీలు ప్రాతినిధ్యం వహిస్తారో వేచి చూడాలి.

## బొలెరో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని రవీంద్ర నగర్ మర్రిమాను వద్ద మంగళవారం నిలిచి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన మహీంద్రా బొలెరో ఢీకొనడంతో విజయ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిరేవుల పంచాయతీలోని జీఎంఆర్ కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి పనిమీద లక్కిరెడ్డిపల్లి కి వచ్చి వెళుతుండగా మర్రిచెట్టు వద్దకు వచ్చేసరికి ఫోన్ కాల్ రావడంతో బైకు ఆపి ఫోన్లో మాట్లాడుతుండగా వెనుక నుంచి వచ్చిన మహీంద్రా బొలెరో వాహనం బైకును ఢీకొట్టడంతో ముందు మర్మస్థలం ,కడుపుకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ మేరకు స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ఎవరూ లేకపోవడంతో ఓ నర్స్ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్ కు క్షతగాత్రుని బంధువులు తరలించారు. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికివస్తే హరే అనాల్సిందే అని క్షతగాత్రుని బంధువులు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కారు ఢీకొని హెూంగార్డు దుర్మరణం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కారు ఢీకొనడంతో హెూంగార్డు దుర్మరణం పాలైన విషాధాకర ఘటన మంగళవారం మదనపల్లి మండలంలో జరిగింది. తాలూకా సి ఐ ఎన్ శేఖర్ కథనం మేరకు.. మండలంలోని వలసపల్లికి చెందిన హెూంగార్డు కృష్ణయ్య(63) మదనపల్లిలో హెూంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొంది ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఈ క్రమంలో సొంత పనుల నిమిత్తం బైకులో మదనపల్లికి వలసపల్లి నుండి వస్తుండగా మార్గమధ్యంలోని బసిన కొండ వైద్యంలో కారు ఢీకొని తీవ్రంగా గాయపడిఇక్కడే దుర్మరణం చెందాడు. దీనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న సీఐఎన్ శేఖర్ ఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

**-గడపగడప కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం**



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, పులివెందులలో నిర్వహించినటువంటి గడపగడప కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి వార్డు ప్రజలు ఘనస్వాగతంతో ఆహ్వానం పలికారు. మంగళవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక వెంకటాపురం సచివాలయ పరిధిలోని యర్రగుడిపల్లి, వెంకటాపురం బి.సి కాలనీ,తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, పురుషోత్తం డేనియల్ ,కోఆప్షన్ చంద్రమౌళి లా ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బాగా ముందుగా వార్డు ప్రజలతో ముఖాముఖిగా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ముంగిటికి వస్తున్నాయా లేవా అని అడిగి తెలుసుకుంటూ, ఇంకా నువ్వు అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందరి వారు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని గడప గడప కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, విజయ నాయుడు,జెసిఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్, చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, సూరి సంపత్, సచివాలయం సిబ్బంది వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం..ఒకరు అరెస్టు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం, కాలువపల్లి పంచాయతీ, ఎస్సీ కాలనీ చెందిన రెడ్డప్ప కర్ణాటక మద్యం అవుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై తిప్పేస్వామి తమ సిబ్బందితో కలిసి వెళ్లి రెడ్డప్పను అదుపులోకి తీసుకొని 25 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకునీ నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని జెండా మాను వీధిలో నూట పది బూత్ నెంబర్ కన్వీనర్ నూరుల్లా ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని ఓటర్ జాబితాలో డబల్ ఎంట్రీలు నకిలీ ఓట్ల గుర్తింపు స్థానికంగా లేకపోవడం చనిపోయిన వారి ఓట్ల తొలగింపు వంద సంవత్సరాలు పైబడిన వారిని ప్రత్యేకంగా గుర్తించేందుకు డోర్ నెంబర్లు లేని మరియు ఒకే డోర్ నెంబర్ పై పదుల సంఖ్యలో ఉన్న ఓట్ల వివరాలను సేకరించి అభ్యంతరాలను పరిగమనలోకి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారుక్, నూర్, మా భాష ,ఉమర్ ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : మరొకరికి తీవ్ర గాయాలు



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం సమీపంలో కడప తిరుపతి జాతీయ రహదారిపై ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనంలో ఢీకొని ఆపై ఆటో ఢీకొనడంతో మచ్చు శేఖర్ అనే వ్యక్తి గా దుర్మరణం చెందగా కుంచం సాయి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు .వివరాల్లోకి వెళితే పుల్లంపేట మండలం అనంతం పల్లి గ్రామానికి చెందిన మచ్చు శేఖర్ తన స్నేహితుడు రంగంపల్లి ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కుంచం సాయి అనే వ్యక్తితో కలిసి వ్యక్తిగత పనిమీద బైక్ పై రాజంపేటకు వెళుచుండగా పుత్తనవారిపల్లె సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న మోహన్ రాజంపేట నుండి స్కూటీలో వస్తుండగా ఏపీ మోడల్ స్కూల్ సమీపంలోకి రాగానే పరస్పరము ఇరు ద్విచక్ర వాహనంలో ఢీకొనడంతో మత్తు శేఖర్, కుంచం సాయి ఇరువురు రోడ్డుపై పడగా వెనకనే వస్తున్న పాల ఆటో ఢీకొనడంతో మత్తు శేఖర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించగా తీవ్రంగా గాయపడిన కుంచం సాయిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతోఆపై మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు .కాగా షిఫ్ట్ ఆపరేటర్ మోహన్ స్వల్పంగా గాయపడ్డాడు. గాయపడ్డ మోహన్ ని చికిత్స నిమిత్తం నిమిత్తంరాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పుల్లంపేట పోలీసులు తెలిపారు.

# బాలుడు అనుమానస్పద మృతి

**-ఒంటిపైన గాయాలు ఉండడంతో అనుమానాలు వ్యక్తం..**

**-నీటి సంపులో పడి చనిపోయినట్లు చిత్రీకరించారని స్థానికుల ఆరోపణ**



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లిలో ఓ నాలుగేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. పట్టణంలోని బెంగుళూరు రోడ్డు చిప్పిలికి చెందిన నాగరాజు భార్య మయూరి ఏడాదికృతం భర్తను వదిలేసింది. నాలుగేళ్ల హరన్ సాత్విక్ ను వెంట తీసుకుని చిపిలికి చెందిన శివ శంకర్ రెడ్డి దగ్గరకు వచ్చి సహజీవనం సాగిస్తోంది. కుమారుని ఇంటి పట్టని వదిలేసి మయూరి పట్టణంలోని వద్దు కానానికి విధులకు వెళ్లింది. ఇంటి పట్టిన ఆడుకుంటున్న నాలుగేళ్ల హరన్ సాత్విక్ స్థానికంగా ఉన్న ఓ నీటి సబ్బులు అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాలుడు అప్పటికే సనిపోయాడని నిర్ధారించడంతో కుటుంబీకులు కన్నీరు నీరుగా వెలిపించారు. బాలుడు అనుమానాస్పద మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ ఎన్ శేఖర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కడప రీజినల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ షేక్ మాసుం బాష ఆదేశాల మేరకు మంగళ వారం కడప విజిలెన్స్ అధికారు లు మరియు ప్రొద్దుటూరు ఎంఎల్ఆర్ఐ లతో పాటు స్థానిక బొల్లవరం గ్రామం, పొట్టిపాడు రోడ్ వద్ద ఏపి39 యుఎల్ 7264 నెంబరు గల టాటా ఇంట్రా పికప్ యు - 50 అనే వాహనములో పిడిఎస్ రేషన్ బియ్యంను అక్రమముగా తరలిస్తున్నారనే సమాచారంతో అకస్మికంగా తనిఖీ చేయగా 45 బస్తాలు 2090 కేజీల, 2,84,640 విలువైన రేషన్ బియ్యం వుండగా, వాహనముతో కూడిన రేషన్ బియ్యంను స్వాదీనము చేసుకొని ప్రొద్దుటూరు ఎంఎల్ఆర్ఐ కి అప్పగించి, వెంకటేశ్, నరేంద్ర అను వ్యక్తులపై ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులైన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రెడ్డెప్ప, ప్రొద్దుటూరు ఎంఎల్ఆర్ఐ సాయి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన రావు, రంతు బాష తదితరులు పాల్గొన్నారు.

# అనిబిసెంట్ యూనివర్సిటీతో దశాబ్దాల కల సాకారం

**- రాజంపేట ఎంపీ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అనీబిసెంట్ యూనివర్సిటీగా చారిత్రాత్మక బీటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గుర్తింపునివ్వడం జరిగిందని నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మదనపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డిలు స్పష్టం చేశారు.మంగళవారం స్థానిక వైఎస్సార్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిస్సార్ ఆహ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అనిబిసెంట్ యూనివర్సిటీగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.విడుదల చేసిందని స్పష్టం చేశారు.శత సంవత్సరాల చరిత్ర కలిగిన బీటి కళాశాలకు పూర్వవైభవం తీసుకురావడానికి ఎంపీ చొరవను అభినందించారు.మదనపల్లె ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలనే ఆశయంతో ఎంపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కృషి కృషి చేస్తుందన్నారు.ఇందులో భాగంగానే ఇప్పటికే మెడికల్ కళాశాల పనులు ప్రారంభమైయ్యాయిని,కేంద్రీయ విద్యాలయం మంజూరైందన్నారు.ప్రతిపక్షాలు ప్రతి దాన్ని విమర్శించడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి కలసి రావాలన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో ప్రముఖులు విద్యను అభ్యసించిన బీటి కళాశాలకు తిరిగి పూర్వవైభవం తీసుకు రావడంతోపాటు అన్నమయ్య జిల్లాలో మొదటి యూనివర్సిటీగా విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.ఇందుకు ఎంపీ కృషిని ప్రసంసించారు.యూనివర్సిటీ హెూదాతో పూర్వవైభవం సంతరించుకోవడంతోపాటు విద్యాకేంద్రంగా మారుతుందన్నారు. మనుజా రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేసి చూపడం జరిగిందని,బీటి కళాశాలలో పాలాభిషేకం చేయడంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలు అర్ధరహితమన్నారు.వైస్ చైర్మన్ జింకా చలపతి మాట్లాడుతూ ప్రతి పక్ష పార్టీలు బీటి కళాశాల అనిబిసెంట్ యూనివర్సిటీ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ ఆజాం,కౌన్సిలర్లు షేక్ కరీముల్లా,డిష్ రామకృష్ణా రెడ్డి,రామిశెట్టి శివయ్య,ఎస్.వి.రమణ,ఈశ్వర్ నాయక్,రేణుకమ్మ,సలీమ్,నర్రి బాబాయ్,సాయి శేఖర్ రెడ్డి,ఇర్ఫాన్ ఖాన్,ఆంజనేయులు,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జాన్ బాబు,ఆర్బీకే ఛైర్మన్ కత్తి రాజు,వెలుగు చంద్ర,సర్పంచ్ బుడ్డన్న నాయకులు పసుపు రవి,కత్తి మంజునాథ్,కొత్తఇండ్లు ఇర్ఫాన్,వినూతా భాయి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గుజరాతీ వాసులకు ఘన సన్మానం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ౖైల్వే కోడూరుకి చెందిన ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, కస్తూరి సుబ్బారావు లు 60 సంవత్సరాల పైబడిన వయస్సు గల వృద్ధులు సన్మారాంజీ ఆయన ధర్మపత్ని సీతాబాయ్ అయినటువంటి వారు 16నెలలు నుండి, గుజరాత్ నుంచి రామేశ్వరం వరకు దేవుని స్మరించుకొంటూ పాదయాత్రతో నెలలు నుంచి రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ ,మహారాష్ట్ర ,తెలంగాణ, ఆంధ్రా ప్రదేశ్ లోని రైల్వే కోడూరు మీదుగా పాదయాత్రతో తమిళనాడులోని రామేశ్వరం వరకు పాదయాత్రతో బయలుదేరుతున్న గుజరాత్ వాసులు కు సన్మా రాంజీ ఆయన ధర్మపత్ని సీతా భాయ్కి ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, కస్తూరి సుబ్బారావు ఇరువురు, మానవసేవయే, మాధవసేవ అని కలిసి శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి వారు చాలా అరుదు గా ఉంటారని కొందరూ అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## అహోబిలం శ్రీలక్ష్మి నరసింహ స్వామి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, వైసీపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా 15వ తేదీన ప్రచారం ప్రారంభించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నిర్ణయించిన నేపథ్యంలో దిగువ, ఎగువ అహోబిలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకొని ఆ భగవంతుని ఆశీస్సులు పొందారు. ఆలయ మర్యాదలతో పండితులు ఆయనను కుటుంబ సమేతంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, పలువురు ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమనాథేశ్వర వజ్రలింగ రథయాత్ర..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో రెండవ రోజు కదిరినాధునికోట పంచాయతీలలో మంగళవారం సోమనాథేశ్వర వజ్రలింగ దర్శనము "దివ్య స్వర్ణిమ రథము"రథయాత్ర గ్రామాలలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం స్థానిక కస్తూరిబాగాంధీ పాఠశాలలో విద్యార్థులు, భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. విద్యార్థులకు బ్రహ్మకుమారిస్ సభ్యులు నేడు సమాజంలో అన్ని రంగాలలో భ్రష్టాచారము పెరిగి రోజురోజుకి నైతిక విలువలు కోల్పోయి దుఖః ఆశాంతులు, తరుణములో పరమాత్మ తెలియజేస్తున్న సత్య గీతాజ్ఞానము–సహజరాజయోగ శిక్షణద్వారా నైతిక విలువలను గురించి వివరించి విద్యార్థులకు హితబోధన చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సభ్యులు యశోద,శిల్ప,చంద్ర శేఖర్,శాంతమ్మ, శ్రీనివాసులు గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం

**దువ్వూరు, మేజర్ న్యూస్:** వేసవికాలంలో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని దువ్వూరు ఏఎస్ఐ భూషణం, ఆర్ఎంపీ డాక్టర్ తిరుమలరావు లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరు లోని పాత పోలీస్ క్వార్టర్స్ నందు జొన్నవరం మాజీ సర్పంచ్, కూరగాయ వ్యాపారి సి. రాముడు ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఏ ఎస్ ఐ భూషణం, ఆర్ఎంపి డాక్టర్ తిరుమల రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు వేసవికాలంలో దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ రాముడును వారు అభినందించారు. రాముడు గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి మంగళవారము యాచకులకు సంఘటి ముద్ద పెడుతున్నారని వారు ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రాముడు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. అతిథులకు రాముడు పూలమాలవేసి సాల్వా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సురేష్, కూరగాయల రాముడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు ఎక్కువ రోగులు తక్కువ

**- ఆరోగ్య సురక్షకు ప్రజా స్పందన కరువు**

**చెన్నూరు మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి రోగులు హాజరు కాకపోవడంతో వైద్యులు ఎక్కువ రోగులు తక్కువ అన్నట్లు సాగింది.మంగళవారం చెన్నూరులోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల స్పందన కరువైంది.ఇందుకు కారణం మండల అధికారులు,నాయకుల సమన్వయ లోపమనే చెప్పవచ్చు.అధికారులు,నాయకులకు సమన్వయం లేకనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహనా కల్పించడంలో విఫలమయ్యారని గుసగుసలు వినబడుతున్నాయి. అందరికీ కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యం అందించాలన్న జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి.ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి రోగులు రాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సైతం హాజరు కాకపోవడం చర్చ నియాంశంగా మారింది.ఏది ఏమైనా రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం నీరు గారుతోందిని కార్యక్రమానికి ప్రజలలోని తీసుకెళ్లడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పకనే చెప్పవచ్చు.



## డేరింగ్ అండ్ డాషింగ్ వై.యస్. షర్మిలా రెడ్డి

**-ఇరు పార్టీలకు చెక్ పట్టే విధంగా కాంగ్రెస్ స్కెచ్**

**-ఇల్లు అల్లగానే పండగ కాదు**

**-టికెట్ రాగానే విజయం సాధించినట్లు కాదు**

**-షర్మిలమ్మకు రాయచోటి ముస్లిం మైనార్టీల మద్దతు**



**రాయచోటి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధానమంత్రి చేయాలని సంకల్పంతో వైయస్ షర్మిలా రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి జిల్లా పర్యటనలు చేస్తూ అందరి అభిమానాల్ని దోచుకుంటుంది. వైయస్ రాజశేఖర్ రెడ్డిపై రాయచోటి పట్టణ ముస్లిం మైనార్టీలు ఎంతో ప్రేమ, అభిమానం చూపించిన విషయం అందరికి తెలిసిందే. అంతే ప్రేమ అదే అభిమానం షర్మిలా రెడ్డికి పంచిపెట్టాలని స్థానిక ముస్లిం మైనార్టీలు అనుకుంటున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టికెట్లు పంచి పెడుతున్నారు. టికెట్ లు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే.. స్థానిక ముస్లిం మైనార్టీలు వివిధ పార్టీల రాష్ట్ర అధిష్టానాలకు కనిపించరా! మా గొంతులు వినిపించవా! మా సత్తా ఏమిటో వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీని ఎమ్మెల్యేగా గెలిపించి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైయస్ షర్మిలా రెడ్డికి కానుకగా ఇవ్వాలని పలువురు స్థానిక మైనార్టీ లు అనుకుంటున్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల సహాయ సహకారాల కోసం, పలు సూచనల కోసం, పలువురు స్థానిక ముస్లిం మైనార్టీలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. రాయచోటి నియోజకవర్గం లో వివిధ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులకు టికెట్ వచ్చేసినట్లు మెసేజ్ వచ్చిందని దీపావళి పండుగలు చేసుకోవడం, మరి కొంతమంది నాయకులు టికెట్ కన్ఫామ్ అయ్యిందంటు సంక్రాంతి పండుగ చేసుకోవడం,మరి కొంతమంది సీనియర్లీ దర్లు వారి కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు ఏం చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో అయోమయంలో పట్టారు. స్థానిక ప్రజల చెవుల్లో మన నాయకులు రకరకాల పూలు పెడుతుంటారన్న విషయాన్ని అర్థం చేసుకోలక పోతున్నారు. రాయచోటి అసెంబ్లీ అభ్యర్థుల పేర్లు వైసిపి, టిడిపిలు ఎప్పుడు ప్రకటిస్తారా! ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పేరు వినిపిస్తుందా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు పట్టణ ముస్లిం మైనార్టీలు.ఇల్లు అల్లగానే పండగ కాదు, టికెట్ రాగానే విజయం సాధించినట్లు కాదు, షర్మిలమ్మకు రాయచోటి నియోజకవర్గ ముస్లిం మైనార్టీలు మద్దతు తెలుపుతున్నారు. ఇరు పార్టీలకు చెక్ పెట్టే విధంగా వైయస్ షర్మిలారెడ్డి స్కెచ్ వేసినట్టు సమాచారం.యువజన శ్రామిక రైతు పార్టీ, తెలుగుదేశం పార్టీ లు అభ్యర్థుల పేర్లు ప్రకటించిన వెంటనే రాయచోటి అసెంబ్లీనియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఒక సమర్థవంతమైన స్థానిక ముస్లిం మైనార్టీ నాయకుల్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ప్రకటించి రాయచోటి లో ఒక సామాజిక వర్గానికి చెక్ పెట్టాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

## వేగం పనికిరానిది ప్రాణం తిరిగి రానిది : ఆర్టీవో విజయ కుమారి



**పీలేరు మేజర్ న్యూస్:** వాహన చోదకులు తమ వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అతివేగం పనికిరాదని ప్రాణం పోతే తిరిగి రాదని స్థానిక ఆర్టీవో విజయ కుమారి తెలిపారు. మంగళవారం ఆర్టీవో కార్యాలయ ఆవరణంలో 37 రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అదేవిధంగా ప్రతి ఒక్క రూ లైసెన్స్ కలిగి ఉండాలని యూనిఫామ్ ధరించి వాహనాలను నడపాలని, మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీటు బెల్టు ధరించాలని స్కూల్ జోన్స్ లలో కాలేజీ జోన్లలో వాహనాలు వేగం తగ్గించి రోడ్డు నియమాలను భద్రతా నియమాలను పాటించాలని ఆమె సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి వాహనాలను నడపాలని, అతివేగం ప్రమాదకరమని మనము ఎక్కడికి వెళ్ళినా కుటుంబంపై ధ్యాసతో వాహనాలను జాగ్రత్తగా నడపాలని, మరియు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు చరవాణి వాడరాదని, మద్యం సేవించి నడపరాదని, చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని అలా నడిపే వారి పిల్లలు తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇస్తామని ఆమె తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని ఇసుక రీచ్ నుంచి పట్టణానికి తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుక తరలించే అనుమతులు తప్పనిసరి కలిగి ఉండాలని అలా లేనియెడల వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రతి వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్స్ వెళ్లే స్కూల్ బస్సులు వ్యాన్లు ఎఫ్సీలు చేసి ఉండాలని పాత వాహనాలను రోడ్డుపై తెచ్చి రోడ్డు ప్రమాదాలకు గురి చేసే విధంగా ఉండరాదని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో షీ సంస్థ అధ్యక్షురాలు పివిఎస్ లక్ష్మి, వి ఎస్ ఎం సిద్ధార్థ ప్రిన్సిపల్ మాధవి, హరిత, పృద్వి మరియు ఆటోచోదకులు పాల్గొన్నారు.

## జగన్ పని అయిపోయింది, కాంగ్రెస్‌కి పూర్వ వైభవం వచ్చింది : ఎన్ తులసి రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ సమావేశం జరిగినది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూజగన్ పని అయిపోయింది. కాంగ్రెస్ కి పూర్వ వైభవం ప్రారంభమైంది. వైకాపాశ్రేణులారా! కాంగ్రెస్లోకి తిరిగి రండి.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేరుద్దాం. ముఖ్యమంత్రి జగన్ పని అయిపోయిందని. వైకాపా మునిగిపోయే పడవని, కాంగ్రెస్ పార్టీ పునర్వ వైభవం ప్రారంభమైందని, వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో కి తిరిగి రావాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి పిలుపునిచ్చారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోతుంది అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైకాపా పట్ల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. రైతులు రగిలిపోతున్నారు, మహిళలు మండిపోతున్నారు ,ఉద్యోగులు ఉడికిపోతున్నారు, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారు, సర్పంచులు సరసల కాగిపోతున్నారు, కాంట్రాక్టర్లు కసిలో ఉన్నారన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులు ,అవినీతి ,అరాచక ,మధ్య, జూద, గంజాయి, బూతుల ,డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్ గా తయారయింది అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్, సాండ్, వైను, మైను ,ఎర్రచందనం ,ఎర్రమట్టి, మాఫియాలు రాజ్యం ఏలుతున్నాయి అన్నారు. జగన్ కు ఓటమి ఫోబియా పట్టుకుంది. జగన్ సభలు వెలవెలబోతున్నాయి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాస ముగిసింది. గత వైభవం తిరిగి ప్రారంభమైంది. మొన్న కర్ణాటకలో కాంగ్రెస్, నిన్న తెలంగాణలో కాంగ్రెస్ ,రేపు ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ అని ప్రజలు అంటున్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయం. ఈ ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని, అందుకోసం కాంగ్రెస్ పార్టీలోకి స్వగృహప్రవేశం చేయాలని వైకాపాశ్రేణులకు తులసి రెడ్డి పిలుపునిచ్చారు.మీడియా సమావేశంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి కోవెలకుంట శ్రీనివాసులు, కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డి మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో 35వ జాతీయ భద్రత మహోత్సవాలు

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన..



**కడప మేజర్ న్యూస్ :** మహిళ కళాశాలలో 35వ జాతీయ భద్రత మహోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు, 35వ జాతీయ భద్రత మహోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత మరియు ప్రజా రవాణాలో మహిళా భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ సంస్థ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత గురించి, ప్రయాణాలలో మహిళలు ఎదుర్కొనే సమస్యల గురించి, మహిళలకు భద్రతకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు ఏ విధంగా న్యాయము పొందాలా అని, భద్రతకు సంబంధించి ఎలాంటి చట్టాలు ఉన్నాయి అన్న అంశాలపై కూలం కుశంగా వివరించడం జరిగింది, ఉప రవాణా శాఖ అధికారిమీరాకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కోసం రవాణా శాఖ తీసుకుంటున్న ముందు జాగ్రత్తల గురించి వివరంగా తెలియ జేశారు. ప్రమాదల నివారిం చడం కోసం రవాణా శాఖ ప్రత్యేక జాగ్రత్తలు వహిస్తుందని వాహనా చోదకులకు ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చి భద్రత గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అదే విధంగా యువతలో భద్రతపై అవగాహన కల్పించడం కోసం ముఖ్యంగా మహిళల భద్రత కోసం అవగాహన కార్యక్రమాన్ని ఈ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించడం జరిగింద న్నారు, కావున విద్యార్థులంతా భద్రత అంశాల గురించి తెలుసుకొని ఇతరులకు కూడా తెలియజేయ వలసిన అవసరం ఉందని తెలిపారు, డ్రైవింగ్ విషయంలో మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా డ్రైవ్ చేసినప్పుడు ఇద్దరికీకూడాప్రమాదంజరుగుతుంద న్నారు, మన ము మాత్రమే రోడ్డు భద్రతపై అవ గాహన కలిగి ఉండడం కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించవలసిన బాధ్యత ముఖ్యంగా యువత పైన ఉందన్నారు, వీడియోల ద్వారా విద్యార్థులకు చూపించివివరించారు,ఈకార్యక్రమంలో రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ప్రసన్న,ఆంధ్రప్రదేశ్‌రోడ్డురవాణా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, దిశా పోలీస్ స్టేషన్ సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రిన్, మానవతా సభ్యులు గోపి, వెంకట్రామిరెడ్డి, రమణ, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ నాగరత్నమ్మ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# రాజంపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వృత్తి శిక్షణ కోర్సులు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని బోయనపల్లెలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వృత్తి శిక్షణ కోర్సులు నేర్పించడం జరుగుతుందని స్కిల్ కాలేజ్ భారత్ ఎడ్యుకేషనల్ సొసైటి రాజంపేట ఇన్‌చార్జ్ సంతోష్ పేర్కొన్నారు. ఈ కోర్సులు మూడు నెలల కాల పరిమితి ఉంటుందని అలాగే విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి కల్పించబడు నని ఆయన పేర్కొన్నారు. తమ కళాశాలలో మొబైల్ అసెంబ్లీ సూపర్‌వైజర్, పేషంట్ రిలేషన్, సర్వీస్ ఇంజనీర్ (ఐ.టి. హార్డ్‌వేర్), సోలార్ ఫొటోవాలెంటిక్ కోర్సులను నేర్పించడం జరుగు తుందన్నారు. శిక్షణ అనం తరం వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. కావున నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశంను ఉపయోగించు కోవాల న్నారు. ఇతర వివరములకు 8919238902, 7569015301, 9010433030 సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఇన్‌ఛార్జ్ సంతోష్ తెలిపారు

# తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో దూకుడు పెంచిన నల్లారి



- ప్రకృతి సంపద దోచుకొంటున్న నాయకుల్ని తరిమి కొట్టండి
- చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మహిళలు మహాశక్తిగా ఎదగాలి
- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు పెంక్షన్ 4వేలు ఇస్తాం

**పీలేరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గంపై పట్టు బిగిస్తూ దూకుడు పెంచారు.పీలేరు మండలంలోని వేపుల బైలు గ్రామం కంచం వారిపల్లి,నగరి,చెరుకు వారిపల్లి, మొటుకు వారిపల్లి,మిట్టపల్లి, కురవపల్లి, వరం పాటి వారిపల్లి,లో ఇంటింటా తిరిగి తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఆయనకు రైతులు, మహిళలు, గ్రామస్తులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొండలు, గుట్టలు,మాయం చేస్తూ ఇసుక,మైనింగ్ లాంటి ప్రకృతి సంపదను దోచుకొంటున్న వైకాపా నాయకుల్ని తరిమికొట్టాలని, తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.అధికారాన్నిఅడ్డం పెట్టుకొని పట్టణం, గ్రామాల్లో ప్రభుత్వ, పోరంబోకు భూములతో పాటు కొండలు,గుట్టల భూములు కొల్లగొడుతూమైనింగ్, ఇసుక లాంటి ప్రకృతి సంపద, ప్రభుత్వ, ప్రజల సొమ్ము వందల కోట్లు దోచుకొంటున్నారని మండిపడ్డారు.అవి చాలక రైతుల పట్టా భూములపై కూడా పెత్తనం చలాయిస్తున్నారని అన్నారు.అక్రమ సంపాదనతో ఓట్లు కొనాలని ప్రయత్నిస్తున్న వారికి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వంలో మోసపోయిన మహిళలు ఆర్థికంగా ఎదుగుదలే లక్ష్యంగా చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మహిళలు మహాశక్తిగా ఎదగాలని,రాష్ట్ర మహిళల అభివృద్ధి,సంక్షేమం దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని, తెలుగు దేశం పార్టీ మహిళల కోసం చేపట్టిన"ఆడబిడ్డ నిధి"కింద18ఏళ్ళు నిండిన స్త్రీ కు ప్రతి నెల 15,000వేలు,"తల్లికి వందనం" పథకం కింద ఇంట్లోఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15,000 వేలు, "దీపం'పథకం ద్వారా ఏడాదికి గృహిణీలకు 3సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, "ఉచిత బస్సు ప్రయాణం" ద్వారా మహిళలందరికి టికెట్టులేని ప్రయాణంలాంటి సంక్షేమాలను తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టనుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెండువందలు ఉన్న పెంక్షన్ రెండు వేలు చేసింది చంద్రబాబు అన్నారు.జగన్ రెడ్డి ఐదేళ్ల అధికారంలో వెయ్యి రూపాయలు ఇచ్చారని సంవత్సరానికి 250 మాత్రమే ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులకు నాలుగు వేలు రూపాయలు పెంక్షన్ అందిస్థామని అన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషి చేద్దాం

## – మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



నేతలకు సూచనలిస్తున్న మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి, సమిష్టిగా కృషి చేద్దామని ఆ పార్టీ మండల పరిశీలకుడు ఎమ్. రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసేలా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మండల వ్యాప్తంగా మెజార్టీ వచ్చే దిశగా ఆయా బూత్ ఇంఛార్జీలు పని చేయాలన్నారు. రూట్ మ్యాప్ ప్రకారం ముందుకు వెళ్లి టిడిపి సానుభూతి పరులతో చర్చించి పార్టీలోకి ఆహ్వానం పలకాలని..అందుకు సరైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని, టిడిపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు ఎన్ఎస్ దర్బార్, ఎస్పి జయ చంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, రమేష్,రామ గంగిరెడ్డి, తెలంగాణవలి, అల్లాబకష్, శేషారెడ్డి, చంటి, మడక శ్రీను, మహమ్మద్, వెంకటరమణ, మల్లికార్జున, దక్కారమేష్, వేమాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా నగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సోములవారిపల్లె నాలుగవ సచివాలయం లోని ప్రజలకు పెన్నా నగర్ వికాస్ స్కూల్ వద్ద కల్లూరు వైద్యాధికారి డా.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం లో 408మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు డా.నాగార్జున జనరల్ మెడిషన్ డా. ఫర్జానా డెర్మాటాలజిస్ట్ డా. అనూష చెవి గొంతు ముక్కు వ్యాధి నిపుణులు ఆప్తాలిక్ ఆఫీసర్ జి.చంద్రమౌళి కార్య క్రమంలో సేవలను అందించారు . మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డా.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఈ వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి అని ఆరోగ్య సిబ్బంది సలహా సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరినాథ్ నూర్ అహ్మద్ నజీర్ అహ్మద్ సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్. ,ఫార్మాసిస్టు శ్రీధర్ సీహెచ్ఓలునరసింహనీనారెచల్ దివ్యలక్ష్మిశిరీష గంగ తులసి , బేబీ,గంగాధర్ నాగేంద్ర , హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బయ్య శ్రీనివాస్ లక్ష్మి నారాయణ ఆరోగ్య కార్యకర్తలు దీప్తి సుజాత గాయత్రి ఉమా ఆరోగ్య మిత్ర కేజీయా డీఈఓ హరి ప్రసన్నడీఏ నాగేంద్ర సిబ్బంది ఆషా కార్యకర్తలు కరుణామని మేరి విజయ అనురాధ వరలక్ష్మి చెంచమ్మ సాలమ్మా శ్రీదేవి వాసి ఇస్లాం. ఖాజాబీ రహమాత్తున్నిసా శివజ్యోతి భాగ్యమ్మ పైలెట్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు

## – మొక్కల పెంపకంపై అవగాహన ర్యాలీ




**వేంపల్లె మేజర్‌న్యూస్:** పచ్చనిచెట్లు-ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటి పెంచాలని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్-3 అధికారి డాక్టర్ జీ.విశ్వనాథరెడ్డి సూచించారు. చక్రాయపేట మండలం చెరువుకాంపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వివిధ అంశాల మీద విద్యా వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామంలో మొక్కలు నాటడం వల్ల అవి పెరిగి చెట్టుగా ఏర్పడి మానవాళి మనుగడకు ఎంతగానో ఉపయోగపడుతుందని.. మొక్కల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యం నివారించవచ్చని, మొక్కల పెంపకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా తమ పరిసరాల్లో శుభ్రత పాటించడం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనం పెంపోందించాలని.. అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యా వాలంటీర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళవారం ఆల్ సెక్ టెక్నాలజీస్ ప్రవేట్ లిమిటెడ్ బెంగళూరు వారు బిటెక్ ఫైనలియర్, ఎంబిఏ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఎంపికలలో సివిల్ నుండి శిల్ప, ఈఈఈ నుండి ప్రదీప్, వెంకట మంజునాథ, ఈసిఈలో మల్లికార్జున, రిత్యా కళ్యాణీ, వీర కీర్తి, ఆయేషా, కౌసల్య, ఫాతిమా అప్సర్, నజియా సుల్తానా, ఫర్హానా, అనిత, తేజస్వీ, సుస్మిత, సిఎస్ఈ లో శ్రీహిత, శ్రావణి, అశ్వినీ, శిరీష, రాజేశ్వరి, శ్రావణి, దత్త సాయి చరణ్ యాదవ్, ఎంబిఏ నందు విజయ్ బాబు, ధరణీ, తస్లీమా ఖాసీం, తరుణ్ రాజ్, రసూల్ మొత్తం 28 మంది ఎంపికయ్యారని వివరించారు. వీరిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.



# పరిసరాల పరిశుభ్రత అవసరం

- ప్రతి ఇంటికి టబ్బులు పంపిణీ
- వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి


గ్రామ ప్రజల ఇంటికి వెళ్లి టబ్బులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

**వల్లూరు మేజర్ న్యూస్ :** పంచాయతీలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి అన్నారు, జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు టబ్బులు చొప్పున మంగళవారం ఏ ఒబాయపల్లి గ్రామంలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతే లక్ష్యంగా ఒక ఇంటికి రెండు టబ్బులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు, పంచాయతీలోని ప్రతి ఇంటికి చేరితట్లు చూడాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు, ఒక డబ్బు తడి చెత్త, ఒక డబ్బు పొడి చెత్తకు వాడాలని పేర్కొన్నారు, మన ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని అన్నారు,ఈకార్యక్రమంలోపంచాయతీకార్యదర్శి రామమూర్తి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, పంచాయతీ సిబ్బంది, వాలంటరీ పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడికి ఘనసన్మానం

- ఆ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బడుగు,బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించే తొట్లి వెంకటరమణా రెడ్డి కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కొనియాడారు.ఉన్నత విద్యావంతుడు ప్రముఖ న్యాయవాదిగా పేరుగాంచిన తొట్ల వెంకటరమణా రెడ్డి అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమితులైనసందర్భంగా ఆయన స్వగృహంలో రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వెంకటరమణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ లీగల్ సెల్ అధ్యక్షులుగాఎన్నికైన వెంకటరమణా రెడ్డి వ్యవహారశైలి,సేవా దృక్పథంఎంతో బాగుంటుందని కొనియాడారు.మదనపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంచేయడానికి వెంకటరమణ రెడ్డి తోకలిసి నడవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.సురేంద్ర రెడ్డి,చల్లానాని, ఈశ్వరమ్మ,ఇ.రవి,మహబూబ్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అంగన్వాడీ సూపర్వైజర్లకు నియామక పత్రాలు అందజేత: ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నలుగురుకీ నూతనంగా నియమించిన అంగన్వాడీ సూపర్వైజర్లకు నియామక పత్రాలను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు అందజేసి, వారికి శుభములు కలగాలని దీవెనలు అందించారు.అంగన్వాడీ టీచర్లను సిబ్బందిని సంక్రమంగా నిర్వర్తించేటట్లు చూడాలని శాసన సభ్యులు వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి , సిడిపిఓ సౌభాగ్యమ్మ , వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే వారికి బీజేపీలో సముచిత స్థానం

- బర్నేపల్లి రవికుమార్‌కు ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మదనపల్లి పట్టణ అధ్యక్షుడు పదవికి బర్నేపల్లె రవికుమార్ వన్నె తీసుకొస్తారని,పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపుతోపాటు పదవులు కూడా వెతుక్కుంటూ వస్తాయని భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల క్రిష్ణమూర్తి,ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ అజమతుల్లా ఖాన్,నియోజకవర్గ కన్వీనర్ భగవాన్,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,సీనియర్ నాయకులుపూలనాగరాజు, కృష్ణయ్య వర్మలు పేర్కొన్నారు.మంగవారం సొసైటీ కాలనీలోని పార్టీ కార్యాలయంలోపట్టణ అధ్యక్షులుగా రెండవసారి ఎంపికైన బర్నేపల్లి రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు హాజరై దుశ్శా లువతో సన్మానించి పూలమాలలు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి, పదవులు కేటాయించడంలో పార్టీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.పట్టణ అధ్యక్షులుగా రెండవసారి ఎంపికైన బర్నేపల్లి రవికుమార్ కు పదవి ఇవ్వడమే ఇందుకునిదర్శనమన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి రవికుమార్ చాలా కృషి చేస్తున్నారని కొనియా డారు.ఇందులో భాగంగానేఆయననురెండవసారిపట్టణఅధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరిం చారు.దేశంలోని జాతీయ నాయకులు, ప్రముఖుల గురించి తెలు సుకుని వారికితగినరీతిలోగౌరవంకలిగేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడంలో రవికుమార్‌ను మించిన వారు లేరని కితాబు నిచ్చారు.2024 సార్వత్రిక ఎన్నికల్లోమదనపల్లెలోబిజెపి జెండా ఎగురవేయాలని,ఆ దిశగాకార్యాచరణ రూపొందిం చుకుని ముందుకెళ్లా లన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. అనం తరంపట్టణ అధ్యక్షులుబర్నేపల్లిరవికుమార్ మాట్లా డుతూ తన మీద నమ్మకంతో రెండవసారి పట్టణ అధ్యక్షులుగా ఎంపికచేసినరాష్ట్రఅధ్యక్షురాలు పురం దేశ్వరి,జిల్లా పార్టీఅధ్యక్షులుసాయిలోకేష్, ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లిప్రశా ంత్,ఆకుల క్రిష్ణమూర్తి, జిల్లా పార్టీ నాయకులకుకృతజ్ఞతలు తెలిపారు. పెద్దసంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూగ జీవాలపై దూసుకెళ్లిన లారీ..

60 మృతి, 20 గొర్లకు తీవ్ర గాయాలు - గొర్రెల యజమానులకు 12 లక్షలు నష్టం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మూగ జీవాలైన గొర్రెలపై మంగళవారం తెల్లవారు జామున ఒక లారీ దూసుకు పోవడంతో అక్కడికక్కడే దాదాపు 60 గొర్రెలు చనిపోగా, 20 గొర్రెలకు పైగా తీవ్రంగా గాయపడిన సంఘటన జమ్మలమడుగు ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డు లోని శెట్టిపల్లే వద్ద చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే జమ్మల మడుగు మండలం పి. బొమ్మేపల్లి గ్రామానికి చెందిన కాయపాటి చౌడయ్య, లక్ష్మమన నాయక్, రెడ్డి నాయక్ లకు చెందిన 200 గొర్రెలు సొంత గ్రామం నుంచి ప్రొద్దుటూరు పల్లెలకు జీవాలను మేపుకొనేందుకు సోమవారం అర్ధరాత్రి బయలుదేరి పోయారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో జమ్మలమడుగు నుంచి ప్రొద్దుటూరు వైపు పోతున్న ఒక లారీ వేగంగా వచ్చి జీవాలపై దూసుకు పోయింది. చీకటిగా ఉండటంతో వాహనం నెంబర్ కనుక్కోలేకపోయామని బాధితులు వాపోయారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటిపైనే ఆధారపడి కుటుంబం మొత్తం జీవిస్తున్నామని, రెండు సంవత్సరాల కష్టం ఒక్కసారిగా లారీ ఢీ కొట్టుకుపోవడంతో దాదాపు 12 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గునకనపల్లె రామనాథ రెడ్డి , వైసీపీ నేత ప్రతాప్ రెడ్డి, బంధువులు, నాయకులు వెళ్లి గొర్రెల యజమానులను పరామర్శించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి బాధితులతో మాట్లాడారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విదంగా టిడిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి సి. భూపేష్ సుబ్బరామి రెడ్డి కూడా అండగా ఉంటామని తెలిపారన్నారు. ప్రభుత్వం మాపై దయతలచి న్యాయం చేయాలని లేకుంటే అప్పుల ఊబిలోకి కూరుకుపోవాల్సి వుంటుందని గగుర్పాటుతో చెప్పారు. ఈ మేరకు ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు సంఘటన స్థలంలోకి చేరుకొని బాధితులతో వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేశారు.



# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి

నూతన డిఈఓకు సూచించిన ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని నూతన జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డికు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచిం చారు. మంగళవారం రాయచోటిలో ఎంఎల్ఏని గౌరవప్రదంగా నూతన డిఈఓ కలిశారు.ఈ సంధర్బంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలునుపటిష్టంగానిర్వహించాలని సూచించారు. ఎడి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దొండ్లవాగు రమణమ్మ నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు

వైయస్ జగనన్న దళం వ్యవస్థాపకురాలు భవ్య దొండ్లవాగుకి మాతృ వియోగం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణానికి చెందిన దొండ్లవాగు రమణమ్మ 52 సంవత్సరాలు సోమవారం రాత్రి మరణించడంతో ఆమె భర్త శ్రీనివాసులు, కుమార్తె లు శాంతి, శ్వేత, వైయస్ జగనన్న దళం వ్యవస్థాపకురాలు భవ్య దొండ్లవాగు లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లతో కలిసి మృతురాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో మరణించిన కూడా ఈ లోకాన్ని చూసే అవకాశంతో పాటు అంధత్వం తో బాధ పడుతున్న వారికి చూపు ఇచ్చే మహా పుణ్యకార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులు ఎవరు మరణించినసకాలంలోస్పందించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.



## 18న జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలి

– ఎమ్మెల్యే శెట్టిపల్లె. రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు పట్టణంలో నిర్వహించే సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎంపీపీ కార్యాలయం నందు దువ్వూరు మండలంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ,కార్యకర్తలతో సమావేశం అయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 48 నెలలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన విజయవంతంగా చేపట్టి,రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు చేశారన్నారు. విద్యార్థులకు ,రైతులకు ,బిసి ,ఎస్సి, ఎస్టి ,మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మేలు చేయడం జరిగిందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో 70 శాతం మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని ప్రతి పక్షాలు ఓర్వలేక జగన్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలు కరోనాలో కూడా రాష్ట్రాన్ని లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్ రెడ్డికే దక్కిందన్నారు. కావున ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగే బహిరంగ సభను మండలంలోని ప్రతి కార్యకర్త, సంక్షేమ పథకాలు పొందిన ప్రతి లబ్దిదారుడు సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. దువ్వూరు మండలం లోని ప్రతి గ్రామం నుంచి బస్సులు బయలు దేరు తాయని ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, మైదుకూరు నియోజకవర్గం జెసిఎస్ ఇన్చార్జి యెమిరెడ్డి చంద్రఓబులరెడ్డి, రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ నొస్సం పెద్ద దస్తగిరి, మండల వైకాపా అధ్యక్షులు చిరాకి మహబూబ్ బాషా,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** హ్యాపీ కిడ్స్ కరెస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుడుముల రామ్ ధ్రువ సాయి తేజ్ రెడ్డి జేఈఈ మెయిన్స్‌లో 99. 38 సాధించగా, భారతి హైస్కూ లు కరెస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి కుమారుడు ముక్కర సాత్విక్ జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో 99.61 సాధించి సత్తాను చాటారు. సిద్ధవటం మండలంలోని మాధవరం -1 హ్యాపీ కిడ్స్ పూర్వ విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ర్యాంకు సాధించడం పట్ల హ్యాపీ కిడ్స్ కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థికి అభినందనలు తెలిపారు. అలాగే సిద్ధవటంలోని శ్రీ భారతి హై స్కూల్ పూర్వ విద్యార్థి జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో 99.61 ర్యాంకు సాధించడం జరిగినదని ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తమ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యను ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల యందు అందించడం ద్వారా జేఈఈ మెయిన్స్ లో వారు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుడుములదిన్నే గ్రామములో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం తుడుము లదిన్నే గ్రామములో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించడం జరిగనది. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే సంక్షేమ పథకాలు మహాశక్తి పథకం కింద స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్‌లో జమ చేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమా చేయడం, అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్‌కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు.నేను రెండు సార్లు ఓడిపోయిన ఒక్కసారి నన్ను కూడా గెలిపించండి అని కోరడమైనది.రాబోయే ఎన్నిక లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిం చాలని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ కోరడమైనది. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా. ఎంపిటిసి భాస్కర్రెడ్డి,సర్పంచ్, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి,రామ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జు సుబ్బయ్య వీరయ్య, జలీల్, ఖదీర్ ,వెంకటయ్య, కేకే బ్రదర్స్, నాగ శివరెడ్డి, ప్రతాప్, చిన్న,చిన్న , పుల్లయ్య నాయుడు, పిచ్చి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ముత్తలూరుపాడు గ్రామంలో వైసీపీ నుంచి జనసేనకిలోకి చేరికలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ముత్తలూరు పాడు గ్రామంలో వైసీపీ నుంచి 150 నుండి 200 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరికలు.జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రిటైర్డ్ కల్నల్ కందనూరు గోపీ,సీనియర్ జనసేన పార్టీ నాయకులు, కృష్ణ మూర్తి,గోగు లక్ష్మీ భరత్,పెద్ద ఎత్తున పలవడం జరిగింది.ముత్తలూరుపాడు గ్రామస్తులుజనసేనలోకి చేరికల సందర్భంగా గ్రామంలో కరెంటు తీసివేసిన కూడా సెల్ ఫోన్ల వెలుతురులో సభను జరిపించిన వైనంగ్రామంలో జనసేనలోకి భారీగా చేరికలు జరగడంతో కుట్ర పూరితంగానే కరెంటు తీసివేసినట్లు ప్రజల ఆరోపణసభ ముగిసిన వెంటనే కరెంటు రావడం విశేషంజనసేన నాయకులు రిటైర్డ్ కల్నల్ గోపి, సీనియర్ జనసేన నాయకులు కృష్ణమూర్తి, లక్ష్మీ భరత్, రామ గోవిందుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరికలుపాలకపక్షం ఓరవ లేకనే కరెంటు తీసివేసినట్లు ఆరోపణ తెలపడం జరిగింది.

## వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ

ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** 15న మైదుకూరు నియోజకవర్గవైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ, ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపి వై.యస్. అవినాష్ రెడ్డిమ మైదుకూరు శాసన సభ్యులు యస్. రఘు రామిరెడ్డి సహకారంతో ప్రభుత్వం వారు దేవాదాయశాఖ నుండి సిజిఎఫ్ నిధుల ద్వారా మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ఆర్థిక సహాయ సహకారములతో దాదాపు 2 కోట్ల రూపా యలతో అంచనాతో మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండలం, రేకలకుంట గ్రామంలో వెలసిన "శ్రీశ్రీశ్రీ రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం" ఆలయ పునర్నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమము, అనంతరం ఆలయ ప్రాంగణం నందు "మైదుకూరు నియోజకవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ" ఫిబ్రవరి 15వ తేదీ, గురువారం నిర్వహించబడుతోందని వివరించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి, డిప్యూటీ సి.ఎం. అంజాద్ బాషా, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్ బాబు, మైదుకూరు శాసనసభ్యులు యస్. రఘురామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త యస్. నాగిరెడ్డి, వైయస్ఆర్ జిల్లా లోని వైసీపీ ముఖ్య నాయకులు, యాదవ ప్రముఖులు పాల్గొంటు న్నారని వివరించారు. కావున మైదుకూరు నియో జకవర్గంలోని వైఎస్ఆర్సిపియాదవసోదరులుగురువారం, ఉదయం 09.00 గంటలకు మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండలం, రేకలకుంట గ్రామంలో ఘనంగా నిర్వహించబోతున్న "శ్రీశ్రీశ్రీ రాణిబావిగంగమ్మతల్లిదేవస్థానం" ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమము "మైదు కూరు నియోజకవర్గవైసీపీయాదవులఆత్మీయ మహాసభ" కుభారీఎత్తునతరలివచ్చి, మా ఆతిథ్యాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చదువుతో పాటు క్రీడలు అవసరమే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమే అని ఫౌండర్ యత్తపు రామిరెడ్డి, కరస్టాడెంట్ యత్తపు అమర్నాథ్ రెడ్డి తెలిపారు. వైఎంఆర్ కాలనీలోని స్కాలర్స్ హైస్కూల్ నందు ఆదివారం జరిగిన మండలస్థాయి కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన జీవన జ్యోతి హెస్కూల్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు కేవలం విద్యలే కాకుండా వారికి మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతోఅవసరమని,అందునిమిత్తమువ్యాయామ ఉపాధ్యాయుల కార్యక్రమంలో నిర్వహించినకబడ్డీపోటీలలో21జట్లుపాల్గొనగాఫైనల్స్‌లోజీవనజ్యోతి హైస్కూల్ కడపటెక్నోస్కూల్‌తలబడగాజీవనజ్యోతిహైస్కూల్‌విజేయతగానిలవడం ఆనందకరమన్నారు.వారితోపాటుపిఈటిగండిఆంజనేయులు,ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మంగళవారం క్రీడాకారులను అభినందించి బహుమతులను అందజేశారు.



## శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

– బంజారా సంఘాల నాయకులు పిలుపు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా లంబాడీల ఆరాధ్య గురువు శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరుపు కోవాలని బంజారా సంఘాల నాయకులుపిలుపునిచ్చారు.మంగళవారం ప్రెస్‌క్లబ్ నందు బంజారా నాయకులు సమావేశమై శ్రీసేవాలాల్ జయంతి నిర్వహణపై కార్యచరణ ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ జయంతి ప్రతి లంబాడీ కుటుంబం పండుగలా జరుపుకోవాలని కోరారు.మదనపల్లె పట్టణంలో బారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని,ఏపీలో కూడా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మదనపల్లె పట్టణంలోని ప్రధాన కూడలిలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ లంబాడీల ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహరాజ్ చరిత్ర గురించి లంబాడీలలో సరైన అవగాహన లేదన్నారు. లంబాడీలు నివశించే తాండాలకు వెళ్లి శ్రీసేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని వివరించి,అణగారిన లంబాడీలను జాగృతం చేయడానికి ఆయన చేసిన త్యాగాలను తెలియపరిచి చైతన్య పరుస్తామని వెల్లడించారు.సేవాలాల్ జయంతి వేడుకలు పండుగలా ప్రతి లంబాడీ తాండాలలో జరుపుకునే విధంగా ప్రతి తాండాలో పర్యటించడానికి సిద్దంగా వుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల నాయకులు హరిక్రిష్ణ నాయక్,అమరేంద్ర నాయక్,వేణు గోపాల్ నాయక్,కుమార్ నాయక్,శంకర్ నాయక్,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక




రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని ముగ్గురు విద్యార్థులు రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనీయం. కన్నెమడుగు హై స్కూల్ కి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని కార్తీక మొక్కల నర్సరీలలో మొక్కలను సంరక్షించే పద్ధతిపై కార్తీక తెలియజేసిన ప్రాజెక్టు, అదే పాఠశాలలో చదువుతున్న సుమంత్ సూర్యరశ్మిని కేంద్రీకృతం చేసి ఆశక్తిని ఉపయోగించుకొని నీటిని వేడి చేసే ప్రాజెక్టు బిసి రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాజశేఖర్ నాయక్ సైకిల్ అగ్రికల్చర్ స్ప్రేయర్ ప్రాజెక్టుతో మొత్తం ముగ్గురు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికయ్యారు. కన్నె మడుగు విద్యార్థులకు గైడ్ గా పి ఎల్ ఎన్ శాస్త్రి, రాజశేఖర్ నాయక్ గైడ్ గా అజార్, నాగలక్ష్మి, వెంకటరమణలు వ్యవహరించారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపీ కావడంపై ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, మండల స్థాయి అధికారులు, పాఠశాల అధ్యాపక బృందం ప్రశంసలతో ముంచెత్తారు. వారు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తంబళ్లపల్లి మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## లింగారెడ్డి పల్లి,హృదయ పేట గ్రామాల్లో టిడిపి ఇంటింటి ప్రచారం...



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని హృదయపేట లింగారెడ్డిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకురాలు విజయమ్మ, రితీష్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో వారి అండదండలతో ఎస్సి రిజర్వుడు సీటును నాకు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే రానున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న నాకు అందరి ఆశీర్వాదాలు ఉండి ప్రతి ప్రతి వ్యక్తి సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని చేకూర్చి పెడతారని వారు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండాను అందరము కలిసి సమన్వయంతో రెపరెపలాడించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, టిడిపి నాయకులు, కొత్తపల్లి రంగారెడ్డి. రంగారెడ్డి, వెండిదండుల వెంకట్రెడ్డి మస్తాన్, మాజీ సర్పంచ్ బోయిల్ల, బాల వెంకట్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు, సంధి రెడ్డి పట్టాభి రెడ్డి,రామసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు చెంచయ్య గారి బాల వెంకట్ రెడ్డి , శేషయ్య, ఎల్లయ్య, రాములు, వెంకటరమణ, వెంకటయ్య, పోకల వెంకటయ్య, రమణయ్య, బాలరాజు, బాలుడు, చిన్నఓబులేసు,పెద్దఓబులేసు, ఫ్రాన్సిస్, యేసయ్య, బాలయ్య, విజయ్, పి . రవి యన్ .రవి , జనసేన యువనాయకులు రవిచంద్ర, కన్నయ్య, భద్రయ్య, లక్కాకుల వెంకటేశ్వర్లు మల్లికార్జున, రామాంజనేయ రెడ్డి, తంబళ్లపల్లి, నారాయణరెడ్డి , అంబారం సోమిరెడ్డి, . తదితరులు పాల్గొన్నారు...





## శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై ఊరేగింపు



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆలయ మాడవీధుల్లో ఊరేగాడు. ఉదయం టిటిడి వేద పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబు లు ఆగమశాస్త్ర ప్రకారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామ స్మరణల మధ్య స్వామివారి తోపాటు దేవేరిలను కల్పవృక్ష వాహనంలో ఉంచి మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ ఊరేగింపు సందర్భంగా గోవిందా భక్తులు చెక్క భజనలు, మహిళల కోలాటాలు సభికులను ఆకట్టుకున్నాయి. స్వామివారి కల్పవృక్ష వాహనం అనంతరం సాయంత్రం హనుమంత వాహనంలో స్వామివారి ని కోసువారిపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి.

## ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన

### మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ మస్తాన్ , ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు డిఎస్పి శ్రీ వంశీధర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ మస్తాన్ , ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి మైదుకూరు పట్టణంలో గల ఆటో డ్రైవర్ల అందరిని పిలిపించి సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడమైనది. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఆటోలువారికికేటాయించిన ప్రదేశాలలో మాత్రమే నిలుపుకుంటూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు సహకరించాలని కోరడమైనది.



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...


**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## రాజంపేట మండల శివారులోని కూచివారిపల్లెలోపట్టపగలే చోరీ : ఆందోళనలో ప్రజలు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండల శివారులోని కూచివారి పల్లెలోపట్టపగలేచోరీ..జరిగింది ఇంటి యజమానులు పట్టణంలోకి సరుకులు కొనుగోలు కోసం వెళ్లగా ఈ ఘటన జరిగింది ఇండ్లకు తాళాలు వేసి ఉండగా తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డ దుండగులు..బాబు నాయుడు ఇంటిలో 150 గ్రాముల బంగారు, 1,00,000/- లక్ష రూపాయలు నగదు చోరీ..రెడ్డి ప్రసాద్ ఇంటిలో రెండు జతలు కమ్మలు, మాటీలు రెండు, ఉంగరాలు రెండు, 7000/- రూపాయలు నగదు దోపిడి...రెండు ఇండ్లల్లో కలిపి దాదాపు10,00,000/-రూపాయలువిలువచేసే నగలు,నగదుదోపిడికిగురైనట్లుయజమానులు వెల్లడి.. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ మద్దయ్య ఆచారి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు





## 22వ రోజుకు చేరిన ధర్నా



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా మంగళవారము 22వరోజుకు చేరుకుంది. అమృత నగర్‌లో దొంగ పట్టాలు తయారుచేసి స్థలాలు అమ్ము కుంటున్న వారిపై కేసులు నమోదు చేయాలని, 2008 అమృత నగర్‌లో పట్టాలిచ్చి స్థలాలు చూపిన వారికి మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో లతా, రమీజా, వెంకటేశ్వర్లు, నరసింహ, హసీనా, మధు, హుస్సేన్ భాష, పార్వతి, సరస్వతి, స్థలాలు తీసుకున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరటి తోట అగ్నికి ఆహుతి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామంలో అరటి తోట అగ్నికి ఆహుతి జరిగిన సంఘటన చోటు చేసు కోవడం జరిగింది. వివరాల్లోకి వెళితేపులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామంలో వాడపల్లి బాషా రైతు 4 ఎకరాలలో అరటి పంట రెండు నెలలకు కోతకు వచ్చు సమయములో అగ్నికి ఆహుతి అయి డ్రిప్ పరికరాలు,అరటి గెలలు దరిదాపు 8,00,000 లక్షల రూపాయలు నష్టం వాటిలిందని, ఆకతాయి వ్యక్తులు కొండకు అగ్గిపెట్టడం వలన అది రగులుకుంటూ అరటి తోట అగ్నికి ఆహుతి కావడం జరిగిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని సహాయం అందించాలని రైతు ఆవేదన వ్యక్తం చెందడం జరిగింది



## విద్యార్థులకు గురుకులంలో ప్రవేశానికి ఆహ్వానం

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సి సుభాషిణి తెలిపారు. మంగళవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు ఆన్లైన్లో https://apgpcet.apcfss.in ఫిబ్రవరి 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సిఇసి ఇంగ్లీష్ మీడియం ఉంటుందన్నారు.దరఖాస్తుచేసుకున్నవిద్యార్థులకుమార్చి10వ తేదీ ఉదయం 10నుండి12గంటలవరకు ఐదవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2నుండి 4.30గంటలవరకుఇంటర్మీడియట్‌విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్లికేషన్ ఇతర వివరాల కోసం 970455 0111 - 901040 3663 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సి. సుభాషిణి తెలిపారు.

## మాజీ సర్పంచ్ తల్లి మృతికి నివాళులు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని కడపాయ పల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు మాధు శివరామిరెడ్డి గారి తల్లి మాధు పార్వతమ్మ(68) మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మంగళవారం సాయంత్రం కడపాయల్లె గ్రామానికి విచ్చేసి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మైనార్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లిచాన్, వైఎస్ఆర్సీపీ నాయకులు పి. శివారెడ్డి, యానాదిరెడ్డి, రమణ, అరిటాకుల రామక్రిష్ణారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కొరకు భూపేష్ రెడ్డిని గెలిపించండి




### గండికోటలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డిని గెలిపించి ఆదరించాలని కోరారు మంగళవారంజమ్మలమడుగు మండలం గండికోట,నర్సోజికొట్టాల గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందు పరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందు బాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు అనంతరం గండికోట గ్రామంలో 30 కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది పార్టీలో చేరిన వారు గండికోట ఉపసర్పంచ్ ఈశ్వర్. ప్రసాదు. శ్రవణ్.రఘు.ప్రసాదు .శేఖర్. సుబ్బరాయుడు. కృష్ణారెడ్డి. శేఖర్.రవి.కరుణ కుమార్. సుధాకర్. అనిల్.శీను.శ్రవణ్.రామయ్య.రాజు. హుస్సేన్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి. జమ్మలమడుగు మం డలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు. నాగేశ్వర్ రెడ్డి పొన్న తోట శ్రీనివాసులు. మల్లికార్జున.జనసేన పార్టీ నాయకులు. అల్లం సూర్య రాయల్. వనం గురుకుమార్. సురేష్. నిఖిల్..రాయల్ కిరణ్. దువ్వూరు మురళి బ్రదర్స్ హరి రాయల్. ప్రసాదు. నామా మణికంఠ. రాము రాయల్. తేజ రాయల్. జయరాముడు. కృష్ణమూర్తి.శ్రీనివాసులు.గురుస్వామి.బాల సుబ్బయ్య. ప్రసాదు. గురు మోహన్. నర్సోజు కొట్టాల గ్రామ నాయకులు. లక్ష్మీనారాయణ. గురప్ప. బాల బుద్దిరాజు. తిమ్మయ్య. భాస్కర్. పాల సుంకన్న.. పాల ఎర్రన్న.చంద్ర.బాలస్వామి. గంగన్న. తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.



## మంచి మనిషి బాల సుబ్బయ్య యాదవ్ మృతి బాధాకరం : రెడ్యం సోదరులు



### కొంగాని బాల సుబ్బయ్య యాదవ్ మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం, భూమయపల్లె కు చెందిన మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు యాదవ్ తండ్రి కొంగాని బాలసుబ్బయ్య యాదవ్ (70) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందారు. ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర రెడ్డి, తెదేపా మండలం సీనియర్ నేత మల్లె ఓబయ్య యాదవ్ భూమయపల్లె లోనివారి స్వగృహంలో సుబ్బయ్య యాదవ్ మృతదేహం పై పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి తీవ్ర సంతాపం వ్యక్త పరిచారు. బాల సుబ్బయ్య యాదవ్ కుమారుడు మాజీ సర్పంచ్ కొంగానిరామాంజనేయులుయాదవ్ వారి కుటుంబంసభ్యులనుపరామర్శించి,ఓదార్చిధైర్యం చెప్పారు. మంచి మనిషి నిగర్వి అందరితో కలిసి మెలసి ఉండే బాల సుబ్బయ్య యాదవ్ మృతి జీర్ణించు కోలేక పోతున్నామని, మాకు అత్యంత ఆప్తుడు అయినకొంగాని రామాంజనేయులు యాదవ్ తండ్రి మరణం అత్యంత బాధాకరం, దురదృష్టకర మని రెడ్యం సోదరులు ఆవేదన వ్యక్త పరిచారు. వారి కుటుంబానికికలియుగదైవంశ్రీవెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని,స్థైర్యాన్ని,మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్ధించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలోతెదేపానేతలుగంగులవెంకట్రా మయ్య, గంతి రవిశంకర్,తిప్పిరెడ్డిపల్లెరాముడు,దవనంఓబులు , లొడుగురమేష్,దాసరిబాలయాదవ్‌తో పాటువారి కుటుంబసభ్యులు,గ్రామస్తులుపెద్దఎత్తున పాల్గొన్నారు.



## కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకరిస్తాం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకరిస్తామని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలమెటలర్జీ మొదటి బ్యాచ్ (2010-14) విద్యార్థులు తెలిపారు. స్థానిక వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం మెటలర్జీ మొదటి బ్యాచ్ (2010-14) పూర్వ విద్యార్థుల సమ్మేళనం కళా శాల ఆడి టోరి యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని విద్యార్థులు తాము చదివిన కళాశాలకు విరాళంగా ప్రతి సంవత్సరం ఎంఎంటి విభా గానికి ఉపయోగపడే వస్తువులను ఇవ్వాలని నిర్ణయించు కున్నారు. అందులో భాగ ంగా ఈ సంవత్సరం స్టీలు బీరువాను బహుమతిగా అందజేశారు. వచ్చే సంవత్సరం నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాన్ని చేసి డిపార్ట్మెంట్ ఉన్నతికి సహాయ సహ కారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ కో ఆర్డినటర్ హరినాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డిపార్ట్మెంట్ ను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడాఇలాంటి కార్యక్రమాలు జరగడాన్ని ప్రోత్సహి స్తామన్నారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ ఎంఎంటి విద్యా ర్థులను ఆదర్శంగా తీసుకొని అన్నీ విభాగాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం కొనసాగిం చాలని కోరారు. దీని వలన పూర్వవిద్యార్థులు ఉద్యోగాలలో ఉండి కాలేజీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు దోహదపడు తుందని తెలిపారు.

## సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా ఎస్సై కుమారుడు విక్కీ జన్మదిన వేడుకలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కలస పాడుమండల ఎస్సై నాగ మురళి కుమారుడైన విక్కీ జన్మదిన వేడుకలను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీఉపాధ్యాయులు రోశయ్య మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి దేవుని యందు భయభక్తులు కలిగి చక్కటి క్రమశిక్షణతో, తల్లిదండ్రుల అడుగుజాడల్లో చక్కటి విద్యాభ్యాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకుమిఠాయిలుపంచారు. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మోడీ విధానాలు దేశ ప్రజానికానికి పెను ప్రమాదం

16న దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పిలుపు కరపత్రాలు, విడుదల



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఏఐఏడబ్లు యూబిబిసి, ఏఐటీయుటిసి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ విధానాలు భారతదేశానికి ప్రజానీకానికి పెను ప్రమాదమని సిపిఐ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంమైన కలసపాడులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఈనెల 16న కేంద్ర కార్మిక వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఐ ఏ డబ్ల్యు యు, ఏఐటీయూసి కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 వ తేదీన జరిగే గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కలసపాడు మండల కేంద్రంలోని కొత్త ఆర్టిసిబస్టాండు ఆవరణలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఏ ఐటీ యు జి సీ జిల్లా కార్య దర్శి పిడుగు మస్తాన్, ఏ ఐ డబ్లి యు జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్యా , ఏఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు సునీల్ మాట్లాడుతు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారి 5 ఏళ్లలో 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్ట్స్ మూలంగా పరిశ్రమలో సంబంధం సృష్టించే కార్మికులను ఏ హక్కు లేని బానిసలుగా, మార్చాయని కేంద్ర ,రాష్ట్ర, సంస్థలలో 23 లక్షల పోస్టుల ఖాళీగా ఉన్న దేశం లో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగ భారత్ గా వెలిగిపోతుం దని విమర్శించారు. ప్రతిరోజు దేశంలో మహిళలపై అత్యాచారాలు నిత్య కృత్యాలుగా మారాయని, దళితులను, గిరిజనులను, మైనారిటీలను రెండవ తరగతి పౌరులుగా మార్చేందుకు నిత్యం బి.జె.పి ఐటి సెల్, మోడీ కోసం భజన చేసే మీడియాలో విష ప్రచారం నిర్వహించబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ తీసుకొచ్చిన జీఎస్టీ వల్ల ప్రతిరోజు ధరలు పెరుగుతున్నాయని, నిత్యవసర వస్తువులు ధరలు సామాన్యులకు అందుబాటులో లేని కారణంగా పౌష్టికాహారం లోపించి ఆకలి చావులు పెరిగాయని, ఎన్నడూ లేనంతగా భారత దేశంలో పేదరికం పెరిగిందని, వీటిని పరిష్కరించలేక మోడీ రాముడి వెనుకాల దాకంటూ, భావోద్వేగాలను ముందుకు తెస్తున్నారని తెలిపారు. పరిశ్రమంలోని కార్మికులు, సంఘటిత అసంఘటిత, వ్యవసాయ కార్మికులు ఫిబ్రవరి 16 స్వచ్ఛదంగా బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తక్షణం రైతు పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలుచెల్లించి, 4 కోట్లు రద్దు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు పంట నష్టం, ఇన్సూరెన్స్ కల్పించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, అందుకు బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మేరీ, కే వి పీ యాస్ కమిటీ సభ్యుడు ప్రవీణ్, ఏఐ. పిడబ్ల్యూ పంచాయతీరాజ్ వర్కర్స్ యూనియన్‌మండలనాయకుడుసుదర్శన్, నారాయణ, వెంకటేశ్వర్లు, మహమ్మద్ భాష, పేరయ్య, అఖిలభారతఅంగన్వాడివర్కర్స్‌యూనియన్ నాయకులుహుస్సేన్‌పీరా,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న జరగబోవు గ్రామీణ బందును జయప్రదం చేయండి



రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటిసి సిఐటియు కాంగ్రెస్ నాయకులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందని పరిశ్రమలు గనులు విద్యుత్ అడవి సంపదలను బ్యాంకింగ్ ఎల్ఐసి తదితర సంస్థలన్నీ ఆదాని అంబానీలకు కట్టబెట్టి నాశనం చేస్తుందని సిపిఐ కార్యదర్శి ప్రసాదు. సిపిఎం కార్యదర్శి దాసు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పరాజు బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం రోజున స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు రౌండ్ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామీణ బంధుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించిన వారిని వేధింపులు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని వారు అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు 50% మద్దతు తీసుకువచ్చి చట్టం తేవాలని. రైతుల రుణాలు మాఫీ చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కేటాయించి రెండు వందల రోజులు పని దినాలు పెంచాలని వారన్నారు అదే విధంగా పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిం చాలని రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకం ఇవ్వాలని కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్ర హక్కులు కాపాడాలని ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా వెంటనే ఇవ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ డిఓఎఫ్ఐ నాయకులు వినయ్ ఓబులేసు రవి సీఐటీయూ నాయకులు ఆదాము బండియోహాన్ ఆటోకార్మికులు తదితరులు పాల్గొన్నారు

### జనసేన పార్టీ ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ

# రాయలసీమ జోనల్ 1 కమిటీ కో- కన్వీనర్‌గా పండ్రా రంజిత్ కుమార్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** కడప జిల్లా జనసేన పార్టీ మొదటి కార్యకర్త మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కో-ఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్‌నుజనసేనపార్టీ2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోనల్ 1 కమిటీ కో-కన్వీనర్‌గా నియమించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొని కార్యక్రమాలు సభలు నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా జోనల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా రాయలసీమ 1 రాయలసీమ 2 జోన్లుగా ఈ కమిటీలు పనిచేస్తాయి ఈ కమిటీలలో రాయలసీమ జోనల్ 1 కమిటీ కన్వీనర్లను ఇంతకుముందే ప్రకటించిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో 2014 నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న పండ్రా రంజిత్ కుమార్ ను రాయలసీమ జోనల్ 1 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ కమిటీ కో- కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా పండ్రా రంజిత్ కుమార్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నన్ను జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోనల్ కమిటీ కోకన్వీనర్‌గా నియమించడం చాలా సంతోషంగా ఉందని నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటిస్తూ రాయలసీమ జోనల్ పరిధిలోని నియోజకవర్గాలలో జనసేన పార్టీ కార్యక్రమాలు సభలు విజయవంతం అవ్వడానికి పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని జనసేన టిడిపి పొత్తులో భాగంగా ప్రకటించబోయే అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించినజనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పీఏసీ చైర్మన్‌నాదెండ్ల మనోహర్ కు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపారు

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరువురికి అంత్యక్రియలు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ లో నగమ్మ 55 అనే వృద్ధురాలు లారీ యాక్సిడెంట్లో మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా, స్పందించి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. స్థానిక శ్రీరాములపేటలో నివాసం ఉంటున్న కొత్తమిద్దే నారాయణమ్మ 80 అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో స్థానికులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వెంటనే స్పందించి అన్ని తామై ఇరువురి అనాథ మృతదేహాలకుహిందూసంప్రదాయప్రకారంగాఅంత్యక్రయలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరేలక్ష్మణ్‌రావు,దస్తగిరి,అహమద్‌హుస్సేన్,కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్షుమ్మ,సుమన్ బాబు,రమేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మాశ్రీఅమ్మశరణాలయంలోనివృద్ధులకు సహాయం చేయదలచినఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..91 82972 53484

# బిఎల్ఓ లకు ఓటరు జాబితాపై అవగాహన సదస్సు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బిఎల్‌వోలు పకడ్బందీగా విధులు నిర్వహించి ప్రజలకుమెరుగైన సేవలు అందించాలని రాజంపేట ఎన్నికల డిప్యూటీ తహసిల్దార సయ్యద్ బాషా తెలిపారు. మంగళవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయ సభలో బీఎల్ ఓ లకు ఓటరు జాబితా పై అవగాహన సదస్సు నిర్వహించి వలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఫారం 6, 6బి ఫారం 7, ఫారం8 లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిటి సయ్యద్ భాష మాట్లాడుతూ చాలామంది బిఎల్వోలు నోటీసులు సక్రమంగా సర్వ్ చేయడం లేదని అదేవిధంగా దరఖాస్తులను పూర్తిస్థాయిలో పూరించకుండా తప్పులు తడకగా పూరిస్తున్నారని అన్నారు. అందుకోసమే ఈరోజు బిఎల్ఓ లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి ప్రతి అంశంపై క్షుణ్ణంగా పూర్తిస్థాయిలో -ఆ. అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇకనుంచైనా ఎలాంటి తప్పులు -చేయకుండా ఓటరు నమోదు కోసం తొలగింపులు మార్పులు చేర్పులుకోసం వచ్చినదరఖాస్తులనుక్షుణ్ణంగా పరిశీలించి ఎలక్షన్ నిబంధనలప్రకారం వారికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలోనందలూరు డిటి జ్యోతి ఆర్డీవోకార్యాలయసీనియర్ అసిస్టెంట్ జ్యోతి,బిఎల్వోలు పాల్గొన్నారు.

# 189 రోజు అన్న క్యాంటీన్‌లో ఉచిత భోజనం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** స్థానిక టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం. సురేష్ నాయుడు సహకారంతో, అన్న క్యాంటీన్ పేదలకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. గత 189వ రోజులుగా అన్న క్యాంటీన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మూడు మొబైల్ వాహనాలు ద్వారా రోజు ఒక ప్రాంతంలో పేదలకు భోజన వసతి కల్పిస్తున్నారు. మంగళవారం మండి బజార్, వైయస్సార్ విగ్రహం నాగేంద్ర నగర్, కాల్వకట్ట వీధి ఆచార్ల కాలనీ, ఎంతో మంది నిరుపేదలకు ఆహారం అందించటం జరుగుతుంది. ఈ ప్రజా సేవలో ప్రతిరోజు ఐదువేల మందికి పైగా నిరుపేదలు భోజనం తింటున్నారని,శుభ్రత నాణ్యత మినరల్ వాటర్‌తో భోజనం సదుపాయం కల్పిస్తున్నట్లు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. ఈ ప్రజా సేవ చేయడం నాకు ఎంతగానో ఆనందమని, తృప్తి కలిగిస్తుందని ఆయన అన్నారు.



## దళితులపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాన్ని సహించేది లేదు కార్యకర్తలకు అండగా ఉంటా




**మైదుకూరు మేజర్ న్యూస్** : మీడియాతో మాట్లాడిన మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ దళితులపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాన్ని సహించేది లేదు కార్యకర్తలకు అండగా ఉంటా గుడి కోసం ఇచ్చిన చందా గ్రామస్తుల చందాలు వేసుకొని వైసిపి నేతల కు తిరిగి ఇచ్చిన వైనం లక్ష రూపాయల సొమ్మును గ్రామస్తులకు ఇచ్చిన పుట్టా సుధాకర్ యాదవ్ వైసిపి నేత అరాచకానికి పరాకాష్ట వివరాల్లోకెళ్తేమా పార్టీ మారితే మా విరాళాలు మాకు వెనక్కి ఇచ్చేయాల్సిందే అంటూ బలవంతపు వసూళ్లువైసీపీ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి గానీ ఆలయాలకు కానీ విరాళాలు తీసుకుంటున్నారా తస్మాత్ జాగ్రత్తవైసీపీ ప్రభుత్వంలో విరాళాలు కూడా పార్టీ పనులు అవుతాయి మా పార్టీ మారితే మా విరాళాలు మాకు వెనక్కి ఇచ్చేయాల్సిందే అంటూ బలవంతపు వసూళ్లుప్రజాస్వామ్య దేశంలో గుడికి ఇచ్చిన విరాళాలు పార్టీ పండ్స్ అవుతాయా అవును పార్టీ మారితే గుడికి ఇచ్చిన విరాళం కూడా వైసీపీ ప్రభుత్వంలో పార్టీ ఫండ్ అవుతుంది. నేనిచ్చిన డబ్బు ఇచ్చెయండి అంటూ హుకుంజారి గుడికి విరాళం కాదు పార్టీ కోసం ఇచ్చానంటూ మాట మార్చిన వైసీపీ నేత పార్టీ మారిన వారి నుంచి బలవంతంగా వారి ట్రాక్టర్ తీసుకెళ్లి వసూలు చేసిన వైనం ఇదేం విడ్డూరం అంటున్న గ్రామస్తులువివరాలలోకి వెళితే కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం కాజీపేట మండలంలోని పుల్లూరు ఎస్టీ కాలనీలోగుడికి, బడికి విరాళం ఇచ్చిన దాతలు ఎక్కడా వెనక్కు తిరిగి తీసుకున్న దాఖలాలు లేవు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ దగ్గరనుంచి అంతా రివర్స్. ఇక్కడా అదే జరిగింది. ఎస్సీ కాలనీలో నిర్మించుకున్న అంకాళమ్మ గుడికి విరాళంగా ఇచ్చిన మొత్తాన్ని ఆ వైసీపీ నేత తిరిగి వెనక్కు తీసుకున్నాడు. దీనికంతా కారణం వారు వైసీపీని వీడిటీడీపీలోచేరడమే. ఖాజీపేట మండలం పుల్లూరు ఎస్సీ, ఎస్టీ కాలనీకి చెందిన బాబి సోమవారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని నెలల క్రితం గ్రామంలో అంకాళమ్మ గుడిని నిర్మించుకున్నామన్నారు. కొంత డబ్బులు తక్కువ రావడంతో వైసీపీ నా యకుడు నాగేశ్వరరెడ్డి దగ్గరకు వెళ్లి చందా అడిగామని అయితే ఆయన లక్ష రూపాయలు విరాళం ఇచ్చారని అన్నారు. ఆదివారం మైదుకూరు టీడీపీ ఇన్చా ర్జి పుట్టా సుధాకర్యాదవ్ సమక్షంలో తనతో పాటు మరికొందరు గ్రామస్థులు వైసీపీని వీడి టీడీపీలో చేరామని అన్నారు. ఈ విషయం తెలిసి నాగేశ్వరరెడ్డి నేను మీ గుడికి విరాళం ఇవ్వలేదు, పార్టీకోసం ఇచ్చానని, మీరు పార్టీ మారారు కాబట్టి డబ్బులు తిరిగి ఇవ్వాలని హుకుం జారీ చేశారని అన్నారు. తమ దగ్గర డబ్బులు లేకపోవడంతో ట్రాక్టర్ను ఆయన దగ్గర పెట్టామన్నారు. చివరకు తలాకొంత వేసుకుని లక్షరూపాయలు తీసుకెళ్లి సోమవారం రాత్రి ఆయనకు ఇచ్చి తమ ట్రాక్టర్ తెచ్చుకున్నామని తెలిపారు. తాము ఎస్సీలం కావడంతో తమపై ఒత్తిడి తెచ్చారని, పార్టీ ఏదైనా గుడికి విరాళం ఇచ్చిన డబ్బు వెనక్కు తీసుకోవడం ఇప్పటివరకు చూడలేదన్నారు.

- లక్ష రూపాయలు సొమ్మును నేనున్నానంటూ గ్రామస్తులకు ఇచ్చిన పుట్టా సుధాకర్ యాదవ్
- మా పార్టీ మారితే మా విరాళాలు మాకు వెనక్కి ఇచ్చేయాల్సిందే అంటూ బలవంతపు వసూళ్లు చేసిన వైసిపి
- వైసీపీ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి గానీ ఆలయాలకు కానీ విరాళాలు తీసుకుంటున్నారా....? తస్మాత్ జాగ్రత్త
- వైసీపీ ప్రభుత్వంలో విరాళాలు కూడా పార్టీ పనులు అవుతాయి
- మా పార్టీ మారితే మా విరాళాలు మాకు వెనక్కి ఇచ్చేయాల్సిందే అంటూ బలవంతపు వసూళ్లు
- ప్రజాస్వామ్య దేశంలో గుడికి ఇచ్చిన విరాళాలు పార్టీ పండ్స్ అవుతాయా
- అవును పార్టీ మారితే గుడికి ఇచ్చిన విరాళం కూడా వైసీపీ ప్రభుత్వంలో పార్టీ ఫండ్ అవుతుంది

## మహిళ కళాశాలలో జాతీయ సదస్సు..




**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కోటి రెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏసిటి అకాడమీ సహకారంతో సంయుక్తంగా నాకు గుర్తింపులో కొత్త సంస్కరణలు అనే అంశంపై ఆన్ లైన్ లో జాతీయ సదస్సులు నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కాలేజ్ ఎడ్యుకేషన్ఏపీప్రారంభ ఉపన్యాసంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యా బోధనలు వాటికి అనుగుణంగా గుర్తింపు విధానాలు కూడా మారాలని తెలియజేశారు, అంతేకాకుండా కొత్త సంస్కరణలో భాగంగా ఇకనుంచి ప్రతి ఉన్నత కళాశాల నాక్ అక్రిడిటేషన్ పొంది తీరాలని సూచించారు, అనంతరం డాక్టర్ వి సలీం భాష ప్రిన్సిపల్ మాట్లాడితు తమ ముఖ్య ఉపన్యాసంలో ప్రస్తుతం గుర్తింపు విధానాలపై ఏర్పడిన రాధాకృష్ణన్ కమిటీ వారు వివిధ రంగాల నుంచి అభిప్రాయాలను తీసుకొని ప్రస్తుతం ఉన్న గుర్తింపు విధానంలో ఉన్న సూక్ష్మ లోపాలను కూడా సరిచేసి సరళమైన పద్ధతిలో నూతన గుర్తింపు విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం హర్షనీయం అన్నారు, అనంతరం జరిగిన టెక్నికల్ సెషన్లో మొదటిగా మాట్లాడిన డాక్టర్ ఎం జయలక్ష్మి కృష్ణ కోయల్ ప్రస్తుతం నాకు గుర్తింపు విధానంలో ఉన్న వాటికి అదనంగా మరి కొన్ని సరళమైన సంస్కరణల ద్వారా ప్రతి ఉన్నత కళాశాలకు సరళమైన పద్ధతి ద్వారా నాకు గుర్తింపు పొందడానికి అణువుగా ఈ సంస్కరణలు ఉన్నాయని తెలియజేశారు, అంతేకాకుండా వన్ ఇండియా వన్ ప్లాట్ ఫామ్ అనే పద్ధతిలో అక్రిడిటేషన్ మరియు ర్యాంకింగ్ విధానాలు ఉంటాయని పేర్కొన్నారు, అనంతరం సి వి కృష్ణవేణి మహిళా కళాశాల కడప వారు మాట్లాడుతూ కొత్త సంస్కరణలో భాగంగా బైనరీ విధానాన్ని అవలంబిస్తూ రెండు విధాలుగా కళాశాలలో ఉంటాయని అవి నాకు గుర్తింపు పొందిన కళాశాలలు మరియు గుర్తింపు పొందని కళాశాలలు ఈ విధంగా మొదటి దశలో మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు, రెండవ దశలో మెచ్యూరిటీ బేస్డ్ గ్రేడ్ పద్ధతి ద్వారా కళాశాలలో ఒకటి నుండి ఐదు స్థాయిల వరకు వాటి పనితీరు మరియు నాకు ఏర్పరిచిన బెంచ్ మార్కులను పూర్తి చేయుట ద్వారా లభిస్తాయని తెలిపారు, అలాగే ప్రొఫెసర్ సౌదామిని మీనన్ ఆక్ట్ అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూప్రపంచ ప్రపంచీకరణతో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో కూడా మార్పులు అనివార్యమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅందరిని పరిచయం చేసిన కళాశాల అధ్యాపకులు ఆయనడాక్టర్ పిసచిదేవి, వినితేజ, హరిత డాక్టర్ కే శాలిని పాల్గొన్నారు..




## బద్వేలు పట్టణ స్లంయేరియాలో కనీస మౌలిక సౌకర్యాలు కొరకు ఆర్డీవో ఆఫీస్ ఎదుట సిపిఎం ధర్నా

### పేదల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేయాలి - సమస్యల పట్ల ప్రభుత్వాలు మొద్దు నిద్ర పోతున్నాయి




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు స్థానిక మార్కెట్ యార్డ్ నుండి బద్వేలు ఆర్డిఓ కార్యాలయం వరకు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో , బద్వేల్ పట్టణం లోని స్లంయేరియాలలోని నివాసాలు ఉంటున్న పేదలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రదర్శనగా వెళ్లి "ధర్నా" నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతిబాసు కాలనీ ఏర్పడి నేటికీ 20 సంవ త్సరాలు పూర్తవుతున్న అక్కడి మూడు కాలనీలలో నివాసం ఉంటున్న సుమారు 4వేల కుటుంబాల వారికి కనీస మౌలిక సౌకర్యాలు మంచినీరు, రోడ్లు, కరెంటు, రేషన్ కార్డులు, ప్రభుత్వ నవరత్నాలు సంక్షేమ పథకాలు, జగనన్న బిల్డింగులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డోర్ నెంబర్లు, ఇంటి పట్టాలు, కనీసం అనుబంధ ఫారాలు,స్మశాన వాటికలు ఏర్పాటు చేయలేదని వారు విమర్శించారు. ఓటు కార్డులు, ఆధార్ కార్డులు, వికలాంగుల, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు ఏ ఒక్కటి కూడా సక్రమంగా అందరికీ అందడం లేదని వారు అన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ లోని మున్సిపల్ పాలకవర్గం గాని, బద్వేల్ శాసన సభ్యులు గానీ, శాసనమండలి సభ్యులు గానీ ఎన్నికల అప్పుడు వచ్చి వాగ్దానాలు ఇచ్చి వెళ్తున్నారని, పాత వచ్చిఅభివృద్ధి కార్యక్రమాల సమీక్ష చేసిన పాపాన పోలేదని ఒక్క సిపిఎం మాత్రమే అక్కడి పేద ప్రజల కష్టాలలో, బాధల్లో , ఇబ్బందుల్లో , నష్టాల్లో వారితో ఉండి వారికి అండగా నిలుస్తోందని వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగంచే ఏర్పడిన పేదల అనుకూల చట్టాలు ఎక్కడికి పోయాయో, ఎందుకు అమలు చేయడం లేదో, పాలకులు, అధికారులు ప్రజలకు జవాబుదారీగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చదువులేనిపేదప్రజలను పేదరికంలోనే తరతరాలుగా ఉంచుతున్న, వారి సంక్షేమం, విద్య , వైద్యం , గృహస్రాలు , ఉపాధి పట్టించుకోని పాలక ప్రభుత్వాలకు, 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. పేదలందరూ ఐక్యంగా వారి సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆపకూడదని పోరాటం ద్వారానే మొద్దు నిద్రపోయే ప్రభుత్వాల నిద్ర లేపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బి.మనోహర్, పట్టణ కార్యదర్శి కే.శ్రీనివాసులు, బద్వేలు పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్‌బాషా,డివైఎఫ్ఐజిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, సిపిఎంనాయకులుపి.సి.కొండయ్య, ఆంజనేయులు, జి.నాగార్జున, మోక్షమ్మ, అనంతమ్మ , మస్తాన్ బి , రామ లచ్చుమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.





# పగలే వెన్నెలాయే

### చిట్వేలి మండల పంచాయతీ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం - పగలు లైట్లు వెలగడం

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలు పనితీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి మండల ప్రజా పరిషత్ భవనానికి తడి చెత్త పొడి చెత్త సేకరించడానికి వచ్చిన బుట్టలను పంచాయతీ విస్తరణ అధికారి అన్ని పంచాయతీలకు పంపిణీ చేసినట్లు తెలియజేయడం జరిగింది. కానీ పంచాయతీ కార్యదర్శుల నిర్వాహము లేక పంచాయతీల ఉన్న అలసత్వం తెలియదు కానీ ఎక్కువ గ్రామపంచాయతీలలో ఇంతవరకు పంపిణీ జరగలేదని విమర్శలు వస్తున్నాయి . దీనిపైన మండల అధికారులు జిల్లా ఉన్నత అధికారులు దృష్టిపెట్టి ప్రజలకు వస్తువులు పంపిన అయ్యేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు .అలాగే పంచాయతీ కార్యదర్శుల తీవ్ర అలసత్వం వల్ల అనేక పంచాయతీలలో పగలు కూడా వీధిలైట్లు వెలుగుతూ ఉన్నాయని ఇది ఎంతవరకు సమంజసం అని ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తి చేయాలి అంటే చాలా వ్యయప్రాయాసలతో కూడుకున్న వ్యవహారం ఈ విషయం ప్రభుత్వ అధికారులు తేలియకపోవడం చాలా దారుణ మని మండలంలో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి.